

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

వైసీపీ సినిమా అయిపోయింది.. త్వరలో ఇంటికెళ్లడం ఖాయం. ఐదేళ్లలో మీ జీవితాల్లో ఏదైనా మార్పు వచ్చిందా? - నిత్యవసరాల ధరలు పెంచబోమని చెప్పి అధికారంలోకి వచ్చారు. జగన్ వచ్చాక రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక అన్ని ఛార్జీలనూ పెంచేశారు. స్థానిక ఎమ్మెల్యే జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నా. తెలుగు ప్రజలు తెలివైన వారని అంతటా పేరుంది. వైసీపీ నేతల మాటలు నమ్మి మరోసారి మోసపోకుండా జాగ్రత్తపడాలి. రాష్ట్రానికి స్వర్ణయుగం రావాలంటే రా.. కదలి రా.. ఇప్పటికైనా చైతన్యం రాకుంటే రాష్ట్రం అంధకారమే. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

యువతలో ఆత్మవిశ్వాసం కలిగించడమే మన కర్తవ్యం: చంద్రబాబు 5

యువతకు స్ఫూర్తి వివేకానంద: లోకేష్ 5

కుల ధృవీకరణ పత్రాలపై జగన్ బొమ్మ అధికార దుర్వినియోగమే: వర్ల 4

# మన మంగళగిరి... వసుధైక కుటుంబం



- కలసికట్టుగా కదిలితేనే సమగ్రాభివృద్ధి సాధ్యం
- తటస్థ ప్రముఖులతో యువనేత లోకేష్ భేటీ

2

# అతని పంథా చీకటి దందా..



- నెల్లూరు నయాంగా నల్లపురెడ్డి
- ఇదీ వైసీపీ ఎమ్మెల్యే ప్రసన్న అవినీతి పద్దు
- చదివింది డిగ్రీ.. దోపిడీలో డాక్టరేట్
- సొంత జాగీరుగా కోవూరు సెగ్మెంట్
- ఇలాకాలో ఏ పనికైనా కప్పం కామన్
- గోవా నుంచి కోవూరుకు లిక్కర్ ఛానెల్
- వెయ్యి కోట్లకు పడగలెత్తిన నల్లత్రాచు

6

తెలుగుజాతికి స్వర్ణయుగం

## సంక్రాంతి సంకల్పం

తెలుగు ప్రజలకు చంద్రబాబు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు



అమరావతి: సమాజ హితం, రాష్ట్ర ప్రగతిని దృష్టిలో పెట్టుకుని సంక్రాంతి సంకల్పం తీసుకోవాలని ప్రజలకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు ఇచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు చెబుతూ శుక్రవారం రాత్రి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మనిషి మనుగడకు మూలం, ప్రగతికి సంకేతం సూర్యభగవానుడు. అటువంటి సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రాంతిగా జరుపుకుంటున్నాం. ఇది కేవలం ప్రకృతిలో జరిగే మార్పు మాత్రమే కాదు. మన జీవితంలో కూడా ప్రగతితో కూడిన మార్పు రావాలనే సందేశాన్ని సంక్రాంతి పండుగ ఇస్తుంది.

- మిగతా 5లో..

భోగిమంటల వేడుకల్లో

## రేపు చంద్రబాబు, పవన్

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కలిసి భోగి మంటల కార్యక్రమంలో పాల్గొననున్నారు. రాజధాని ప్రాంతంలో జరిగే భోగి మంటల కార్యక్రమంలో ఇరువురు నేతలు పాల్గొంటారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను భోగి మంటల్లో వేసి నిరసన తెలుపుతారు. అమరావతి ప్రాంతంలోని రాజధాని గ్రామాల్లో ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో భోగిమంటల కార్యక్రమం ఉంటుంది.

## రాష్ట్రంలో గతితప్పిన మహిళా రక్షణ!



జగనన్న చెలగాటం..చెల్లికి ప్రాణ సంకటం

- దిశా, దశ కరవై దీనస్థితిలో చెల్లెమ్మలు
- జగన్ పాలనలో 2.45 లక్షల బాధితులు
- వైఫల్యాలను ఎండగట్టిన ఎన్‌సీఆర్‌బీ నివేదిక
- మహిళలపై నేరాల్లో దేశంలోనే ఏపీ టాప్
- మహిళలపై సైకో మూకల లైంగిక దాడులు
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే బెదిరింపులు
- సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో ట్రోలింగ్

7

## ఉత్సవ విగ్రహాల్లా వైసీపీ దళిత, గిరిజన ఎమ్మెల్యేలు, మంత్రులు

జగన్‌రెడ్డి షాడోలదే పెత్తనం

- ఆనంద్ బాబు

4

## తిరగబడ్డ వైసీపీ ఎమ్మెల్యేలు

- పార్టీ అధినాయకత్వంపై ఆగ్రహం
- బీసీలకు గుర్తింపు లేదంటూ నిప్పులు
- వేరే పార్టీలవైపు చూపులు

7

## ధాన్యాగారాన్ని దళారులమయంగా మార్చిన జగన్

3

- పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన హామీ ఏమైంది?
- రొయ్యల రైతులకు రూ.1.50 కే విద్యుత్ ఇచ్చారా?




జగన్‌రెడ్డి హామీలు - నీటిమీద రాతలు -13

# మన మంగళగిరి... వసుధైక కుటుంబం





మంగళగిరి: రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా విభిన్న కుల, మతాల సమాహారంగా ఉన్న మంగళగిరి నియోజకవర్గం సమగ్రా భివృద్ధి కోసం అందరూ కలసికట్టుగా ముందుకు రావాలని యువనేత నారా లోకేష్ పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో తటస్థ ప్రముఖులతో యువనేత నారా లోకేష్ వరుస భేటీలు కొనసాగుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బిజీ షెడ్యూలు ఉన్నప్పటికీ... గతంలో ఏ నాయకుడు వెళ్లని విధంగా మంగళగిరి నియోజకవర్గంలో ప్రముఖులను ఇళ్లవద్దకు వెళ్లి కలుస్తూ తమ ఆలోచనలను వివరించి, వారి ఆశీర్వచనాలు తీసుకుంటున్నారు.శుక్రవారంనాడు పలువురు ప్రముఖులను వారి ఇళ్లవద్దకు వెళ్లి కలుసుకున్న లోకేష్... మంగళగిరిని నెం.1 గా చేయడానికి తమవద్ద గల ప్రణాళికలను వివరించి, మీ వంతు సహాయ,సహకారాలు అందించాల్సిం దిగా కోరారు. తొలుత దుగ్గిరాల మండలం రేవేంద్రపాడుకు చెందిన నల్లబోతు తిరుపతయ్యను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. చెంచు సామాజికవర్గ పెద్దగా ఉన్న తిరుపతయ్య ఇంటికి చేరుకోగానే వారి కుటుంబసభ్యులు ఆనందంతో పొంగిపోయారు. లోకేష్‌ను సాదరంగా ఆహ్వానించి తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తమ కులస్తులు పొలాల్లో ఎలుక బుట్టలు పెట్టడం, చేపలవేట అధారంగా జీవనం సాగిస్తున్నారని, సంచారజాతిగా ఉన్న తమ సామాజికవర్గీయులను ప్రభుత్వ పథకాలు, స్వయం ఉపాధి రుణాలు ఇచ్చి ఆదుకోవాల్సిందిగా కోరారు. మీ అందరి ఆశీస్సులతో మరో 3 నెలల్లో రాబోయే ప్రజాప్రభుత్వం చెంచులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతుందని యువనేత పేర్కొన్నారు. తర్వాత మంగళగిరి రూరల్ మండలం పెదవడ్లపూడికి చెందిన లంబాడీ సామాజికవర్గ ప్రముఖుడు జరపాల సాంబశివరావును ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకుని, వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం మంగళగిరి 10వ వార్డుకు చెందిన ప్రముఖ చేనేత వ్యాపారి, వైష్ణవి టెక్స్ టైల్స్ అధినేత వెనిగళ్ల శంకర్రావును కలుసుకున్నారు. మార్కండేయ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక సభ్యుడైన శంకర్రావు మార్కండేయ పద్మశాలి సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వ్యవహరిస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన చేనేత సామాజికవర్గీయులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను శంకర్రావు ఈ సందర్భంగా లోకేష్ దృష్టికి తెచ్చారు. అనంతరం మంగళగిరి 15వవార్డుకు చెందిన మరో ప్రముఖుడు కొల్లి నాగేశ్వరరావును వారి నివాసంలో కలుసుకున్నారు. మంగళగిరి మాజీ శాసనసభ్యురాలు కాండ్రు కమల, ఆమె సోదరుడు కొల్లి శ్రీనివాస చక్రవర్తిలను నాగేశ్వరరావు చిన్న వయసులో దత్తత తీసుకుని, పెంచి పెద్దచేశారు. చివరిగా మంగళగిరి పట్టణంలో సేవలందిస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఖిద్మత్ టీమ్ సభ్యులను లోకేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. షేక్ షఫీ అధ్యక్షుడిగా ఉన్న ఈ సంస్థలో 200మంది సభ్యులుగా ఉన్నారు. ఖిద్మత్ టీమ్ సభ్యులు కోవిడ్ సమయంలో అనాథలు, పేదలకు విశేష సేవలందించారు. మంగళగిరి పట్టణంలో విశేష సేవలందిస్తున్న ఖిద్మత్ టీమ్ ను యువనేత అభినందించారు. రాబోయే రోజుల్లో ఆదర్శ మంగళగిరి కోసం టీమ్ సభ్యులంతా తమవంతు సహాయ,సహకారాలు అందించాల్సిందిగా లోకేష్ కోరారు.

























చైతన్యరథం

# ధాన్యాగారాన్ని దళారులమయంగా మార్చిన జగన్

● పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన హామీ ఏమైంది? ● రొయ్యల రైతులకు రూ.1.50కే విద్యుత్ ఇచ్చారా?

## జగన్‌రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 13




*(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)*

రాష్ట్రానికే ధాన్యాగారంగా పేరొందిన పశ్చిమ గోదావరి జిల్లాను 4.9ఏళ్లలో ముఖ్యమంత్రి జగన్ దళారుల మయంగా మార్చారు. ప్రజా సంకల్ప యాత్రలో ఉమ్మడి పశ్చిమగోదావరికి 37 హామీలు ఇచ్చిన జగన్.. ఏ ఒక్కటీ అమలు చేయలేదు. ధాన్యం కొనుగోళ్లు, ఇసుక, మట్టి, టిడిఆర్ బాండ్ల పేరుతో వేల కోట్ల రూపాయలు కొట్టేసిన జె-గ్యాంగ్... జిల్లా అభివృద్ధిని గాలికొదిలేశారు. పోలవరం నిర్వాసితులను ఆదుకుంటామన్న హామీని గాలికొదిలేశారు. ఆక్వారైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందిస్తామని చెప్పిన హామీని తుంగలో తొక్కి జోన్ల విధానాన్ని ప్రవేశపెట్టారు. గోదావరి డెల్టాలో రెండుపంటలకు నీరిస్తామని చెప్పి... క్రాప్ హాలిడేలు ప్రకటించే స్థితి కల్పించారు. యనమదుర్ర డ్రెయిన్ ఆధునీకరణ చేపడతామని చెప్పి పట్టించుకోలేదు. పెరవలి, పెనుగొండ, ఆచంట, యలమంచిలి మండలాల్లో 32వేల ఎకరాల ఆయకట్టు ఉన్న బ్యాంకు కెనాల్ పనులు పూర్తి చేస్తామన్న హామీ అమలు కాలేదు. అయోధ్య లంక నుంచి పుచ్చల్లంక గ్రామాలను కలుపుతూ వారధిని పూర్తిచేస్తామని, పందలపర్రు, పెండ్యాల, పెండవల్లి, తీపర్రు ఇసుక ర్యాంపుల్లో అవినీతి లేకుండా చేస్తామని హామీలు నీటమూటలయ్యాయి. అబద్ధాలు, మోసం, వంచనలకు ప్రతిరూపమైన జగన్ మాయమాటలతో మోసపోయిన పశ్చిమగోదావరి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు రెడీగా ఉన్నారు.

### పశ్చిమ గోదావరి జిల్లా

మొత్తం హామీలు - 37
పూర్తిగా అమలు అయినవి - 0
పాక్షికంగా అమలు అయినవి - 0
అమలు చేసిన హామీల శాతం - 0%
అమలుకాని హామీల శాతం - 100%

| క్రసం. | జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ | అమలు స్థితి |
|---|---|---|
| | *దెందులూరు నియోజకవర్గం - 6.05.2018* | |
| 1. | ఆయిల్ పామ్ రైతులను ఆదుకుంటాం | అమలు కాలేదు |
| | *గోపాలపురం నియోజకవర్గం - 20.05.2018* | |
| 2. | పోలవరం నిర్వాసితులను ఆదుకుంటాం | అమలు కాలేదు |
| | *తాడేపల్లిగూడెం నియోజకవర్గం - 22.05.2018* | |
| 3. | మౌలిక సదుపాయాలు తాడేపల్లి గూడెం ఎయిర్ పోర్టు పూర్తి చేస్తాం. | అమలు కాలేదు |
| 4. | నల్లజర్ల నుంచి తాడేపల్లి గూడెం రోడ్లు వేస్తాం | అమలు కాలేదు |
| 5. | తాడేపల్లిగూడెం నుంచి భీమవరం రోడ్లు పూర్తి చేస్తాం | అమలు కాలేదు |
| 6. | కైకలూరు- ఏలూరు రోడ్లు వేస్తాం | అమలు కాలేదు |
| 7. | ఎన్ఐటీ (నిట్)ను కడతాం | అమలు కాలేదు |
| 8. | భూగర్భ డ్రెనేజీ పనులు పూర్తి చేస్తాం | అమలు కాలేదు |
| 9. | ఉద్యానవన విశ్వవిద్యాలయాన్ని పునరుద్ధరిస్తాం | అమలు కాలేదు |
| | *ఉంగుటూరు నియోజకవర్గం - 24.05.2018* | |
| 10. | కొల్లేరుతో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం. రీసర్వే చేసి, తప్పుల్ని సరిదిద్ది వీలైనన్ని ఎక్కువ ఎకరాలు బయటకు తీసుకువస్తాం. | అమలు కాలేదు |
| 11. | ప్రతి గ్రామంలో సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు కట్టి కృష్ణా, గోదావరి నీళ్లను తీసుకువస్తాం | అమలు కాలేదు |
| 12. | ఆక్వా రైతులను ఆదుకుంటాం, రొయ్యల చెరువులకు సీడ్, చేప, రొయ్య పిల్లలకు నాణ్యత ల్యాబ్ లు తెస్తాం | అమలు కాలేదు |
| 13. | రొయ్యల చెరువుల రైతులకు యూనిట్ రేటును రూ.1.50కి తగ్గిస్తాం | అమలు కాలేదు |
| 14. | ఏలూరు కాల్వ ద్వారా నీళ్లు పూర్తిగా తీసుకువస్తాం | అమలు కాలేదు |
| 15. | సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను కట్టి, గోదావరి నీళ్లతో నింపుతాం | అమలు కాలేదు |
| 16. | కొల్లేరు ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఎమ్మెల్సీ ఇస్తాం | అమలు కాలేదు |
| | *ఆకివీడు నియోజకవర్గం - 25.05.2018* | |
| 17. | పాలకోడేరు మండలంలో చేరే గూడెం, ఉప్పర గూడెంలలో రోడ్లు వేయిస్తాం | అమలు కాలేదు |
| 18. | పాలకోడేరు మండలంలో చేరే గూడెం, ఉప్పర గూడెంలలో మంచి నీరందిస్తాం | అమలు కాలేదు |
| 19. | వెంకయ్య వయ్యేరు కాలువను పునరుద్ధరిస్తాం, మంచినీటి ట్యాంకులు కడతాం | అమలు కాలేదు |
| | *భీమవరం నియోజకవర్గం - 27.05.2018* | |
| 20. | చినఅమిరం వద్ద చెరువు పనులు పూర్తి చేస్తాం | అమలు కాలేదు |
| 21. | కంపోస్ట్ యార్డ్ పనులు పూర్తి చేస్తాం | అమలు కాలేదు |
| 22. | యనమదుర్రు డ్రెన్ ఆధునీకరణ చేపడతాం | అమలు కాలేదు |
| 23. | నాలుగు చోట్ల బ్రిడ్జ్ లు ఏర్పాటు | అమలు కాలేదు |
| | *నరసాపురం నియోజకవర్గం - 31.05.2018* | |
| 24. | అంతర్వేది డ్రెడ్జింగ్ బ్రిడ్జ్ పూర్తి చేస్తాం | అమలు కాలేదు |
| 25. | నరసాపురం చేతి అల్లికల అక్కా చెల్లెళ్లను ఆదుకుంటా, చేనేత, కలంకారి వృత్తిలో ఉన్నవారికి ఇచ్చినట్లే వీరికి ప్రతినెల రూ.2వేలు పెట్టుబడి సబ్సిడీ ఇస్తాం | అమలు కాలేదు |
| 26. | వీఆర్ ఛానల్ లాకు వద్ద డైవర్షన్ పనులు పూర్తి చేస్తాం | అమలు కాలేదు |
| | *పాలకొల్లు నియోజకవర్గం - 02.06.2018* | |
| 27. | డెల్టాలో కరువు లేకుండా చూస్తాం | అమలు కాలేదు |
| 28. | గోదావరి డెల్టాలోని పాలకొల్లు, నరసాపురం, భీమవరం ప్రాంతాల్లో 2 పంటలకు నీరందిస్తాం | అమలు కాలేదు |
| 29. | పాలకొల్లులో ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా మంచినీరు అందిస్తాం | అమలు కాలేదు |
| 30. | దామయ్యపర్తి డ్రెయిన్ పొంగకుండా చర్యలు తీసుకుంటాం | అమలు కాలేదు |
| | *పెనుగొండ నియోజకవర్గం - 04.06.2018* | |
| 31. | పెరవలి, పెనుగొండ, అచంట, యలమంచిలి మండలాల్లో 32 వేల ఎకరాల ఆయకట్టు ఉన్న బ్యాంకు కెనాల్ పనులు పూర్తి చేస్తాం | అమలు కాలేదు |
| 32. | అయోధ్య లంక నుంచి పుచ్చల్లంక గ్రామాలను కలుపుతూ వారధిని పూర్తిచేస్తాం | అమలు కాలేదు |
| 33. | ఆచంట నియోజకవర్గంలో 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి ఇస్తాం | అమలు కాలేదు |
| 34. | బ్యాంక్ కాలువ కి పర్మినెంట్ గా ఎత్తిపోతలుగా మారుస్తాం | అమలు కాలేదు |
| | *నిడదవోలు నియోజకవర్గం - 09.06.2018* | |
| 35. | పంగలపర్రు, పెండ్యాల, పెండవల్లి, పీపర్రు ఇసుక ర్యాంపుల్లో అవినీతి లేకుండా చేస్తాం | అమలు కాలేదు |
| 36. | ఆర్ ఓ బి (రోడ్ కం రైల్ బ్రిడ్జి) కడతాం | అమలు కాలేదు |
| 37. | వేలివెన్నులో రొయ్యల ఆధారిత పరిశ్రమల కారణంగా ఫ్యాక్టరీ వ్యర్థాలను నరసాపురం, గోస్తానీ పంట కాలువల్లో వదిలిపెట్టకుండా చర్యలు తీసుకుంటాం | అమలు కాలేదు |

విశాఖకు కార్యాలయాల తరలింపుపై

## ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**సింగిల్ జడ్జి ఆదేశాలు కొనసాగుతాయన్న ధర్మాసనం**




అమరావతి: విశాఖకు కార్యాలయాల తరలింపుపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రాజధాని కార్యాలయాల తరలింపుపై సింగిల్ జడ్జ్ ఇచ్చిన ఆదేశాలు కొనసాగుతాయని ధర్మాసనం పేర్కొంది. సింగిల్ జడ్జి ఆదేశాలను తాము తొలగించలేమని పేర్కొంది. క్యాంపు ఆఫీసుల ముసుగులో విశాఖకు ప్రభుత్వ కార్యాలయాల తరలింపును అడ్డుకోవాలంటూ దాఖలైన పిటీషన్ గతంలో సింగిల్ జడ్జి ముందుకు విచారణకు వచ్చింది. అయితే ఈ వ్యాజ్యాన్ని త్రిసభ్య ధర్మాసనం ముందుకు పంపించాలంటూ ప్రభుత్వ న్యాయవాదులు కోరారు. త్రిసభ్య ధర్మాసనం దీనిపై విచారణ చేపట్టేంత వరకు కార్యాలయాల తరలింపుపై స్టే విధిస్తూ సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను తొలగించాలంటూ ప్రభుత్వం అప్పీలు చేసింది. ప్రభుత్వ అభ్యర్థనపై శుక్రవారం విచారణ జరిగింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. కాగా సింగిల్ జడ్జి ఆదేశాలను తాము తొలగించలేమని ధర్మాసనం పేర్కొంది. ఈ అప్పీల్‌ను ఎవరు విచారించాలి అనేది త్వరలో ప్రకటిస్తామని చెప్పింది. ఎన్ని కార్యాలయాలు, ఎంతమంది అధికారులు విశాఖకు తరలిస్తారు. ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్నారు. ఎంత మంది అధికారులు వెళ్తున్నారు అనే అంశంపై వివరాలు ఇవ్వాలని ప్రభుత్వానికి కోర్టు ఆదేశాలు జారీచేసింది.

## • కుక్క కాటు... చెప్పు దెబ్బ •

**నీలివార్త** "సొంత జిల్లాలోనూ చంద్రబాబుకు ఎదురీత... కుప్పంలో ఓటమి ఖాయమని సర్వల్లో తేటతెల్లం"

**నిప్పులాంటి నిజం**



ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జగన్‌రెడ్డి, పెద్దిరెడ్డిలపై ప్రజా వ్యతిరేకత పెరగబట్టే కదా చంద్రబాబును తనసొంత నియోజకవర్గానికి వెళ్లకుండా పోలీసులతో దౌర్జన్యంగా అడ్డుకుంది. యువగళం పాదయాత్రలో భాగంగా బంగారు పాళ్యంలో లోకేష్ ప్రసంగించ కుండా పోలీసులతో ఆటంకాలు కల్పించారంటే జగన్ స్థితి ఏస్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. పుంగనూరు, మదనపల్లె, పీలేరు, తంబళ్ళపల్లెల్లో వందలాది మంది టీడీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారంటే ఆ ప్రాంతంలో పెద్దిరెడ్డిపై ప్రజా వ్యతిరేకత పెరుగుతుందనేది స్పష్టంగా అర్థమౌతుంది. వైసీపీ ప్రజాభిమానం కోల్పోయింది కాబట్టే వెంకటేశ్వరస్వామి అడవిని నరికి ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే విజయానంద రెడ్డికి చిత్తూరు వైసీపీ ఇన్‌ఛార్జుగా ప్రకటించింది వాస్తవం కాదా? తిరుపతి, కుప్పం, చంద్రగిరిలో ఒక ఉద్యమంలా దొంగ ఓట్లు చేర్పిచారంటే... జగన్,పెద్దిరెడ్డి ప్రతిష్టదిగజారిందనే కదా అర్థం. మంత్రులు రోజా, నారాయణ స్వామిలను సొంత నియోజకవర్గాల నుంచి మార్చుతున్నారంటే వారు ప్రజాభిప్రాయం కోల్పోయినట్లు కాదా? పూతలపట్టు, సత్యవేడు, చిత్తూరు, మదనపల్లె, తిరుపతి, చంద్రగిరిలలో అభ్యర్థులను మార్చారంటే అక్కడ వైసీపీ దిగ జారినట్లేగా... తన స్థితిని ఎదుటివారికి అంట గట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్‌రెడ్డి ముఠా నైజం. అబద్ధాల్ని డబ్బా కొట్టడం నీలి మీడియా వంతు. చంద్రబాబును కుప్పం ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తారు. చిత్తూరు జిల్లాలో వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డి దోపిడీ ముఠాకు ప్రజలు తోక కోసి సున్నం పెట్టకమానరు.

చైతన్యరథం

## యువతలో ఆత్మవిశ్వాసం కలిగించడమే మన కర్తవ్యం: చంద్రబాబు

అమరావతి: ప్రపంచ యువతపై అత్యంత ప్రభావాన్ని చూపిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా ఎక్స్ వేదికగా చంద్రబాబు నివాళులర్పించారు. యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచినందునే ఆ మహానుభావుడి పుట్టిన రోజును ఏటా 'జాతీయ యువజన దినోత్సవం'గా నిర్వహించుకుంటున్నామన్నారు. దేన్నయినా సాధించగలననే ఆత్మవిశ్వాసాన్ని ఒక వ్యక్తిలో కలిగించడం కన్నా మించిన సాయం లేదన్నారు వివేకానంద. ఈ రోజు నిరాశా, నిస్పృహలతో, మత్తు పదార్థాల బానిసత్వంలో కొట్టుమిట్టాడుతున్న ఆంధ్రప్రదేశ్ యువతలో బలమైన ఆత్మవిశ్వాసం కలిగించడమే మన ముందున్న కర్తవ్యం. ఇందుకు వివేకానందుని స్ఫూర్తి నిఅందుకుందాం అని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

## బీఈడీ కళాశాలల్లో తనిఖీలు చేసే అధికారం ఉన్నత విద్యామండలికి లేదు

**- జీవోను కొట్టివేసిన ఏపీ హైకోర్టు**

అమరావతి: రాష్ట్రంలోని బీఈడీ కళాశాలల్లో తనిఖీకి ఉన్నత విద్యామండలికి అధికారాలు ఇస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఈజీవోను సవాల్‌చేస్తూ రాష్ట్ర ప్రైవేట్ బీఈడీ కళాశాలల సంఘం అధ్యక్షుడు కే గుండారెడ్డి పిటిషన్ వేశారు.ఇదే అంశంలో ఇతర బీఈడీ కళాశాలల యాజమాన్యాలు కూడా హైకోర్టులో పిటిషన్‌వేశాయి. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ఇరుపక్షాల వాదనలను విన్న అనంతరం, ఉన్నత విద్యామండలి ద్వారా తనిఖీలు జరిపే అధికారం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రత్యేక అధికారిని నియమించుకుని తనిఖీలు జరుపుకోవచ్చని సూచించింది.

## సీఈసీ, ఈసీల నియామక చట్టంపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

**- స్టే ఇవ్వలేమన్న అత్యున్నత న్యాయస్థానం**

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) పాత్రను తొలగిస్తూ కేంద్రం తీసుకొచ్చిన చట్టంపై స్టే ఇవ్వలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో సీజేఐని తొలగించిన కేంద్ర ప్రభుత్వం.... సీజేఐ స్థానంలో ఓ కేంద్రమంత్రి ఉండేలా చట్టం రూపొందించింది. కేంద్రం చేసిన చట్టం ప్రకారం... సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో ప్రధానమంత్రి, లోక్ సభలో విపక్ష నేతతో పాటు ఒక కేంద్రమంత్రి కూడా సభ్యుడిగా ఉంటారు. కాగా, సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకంలో సీజేఐ పాత్ర లేకపోతే, పారదర్శకత లోపిస్తుందని, పాత విధానాన్నే పునరుద్ధరించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. సర్వ వ్యవస్థలను కేంద్రం తన గుప్పిట్లో ఉంచుకునే చర్యల్లో ఇదొకటని పిటిషనర్ పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయంపై స్టే ఇవ్వాలని కోరుతూ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు.

దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు... సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకంలో సీజేఐ పాత్రను తొలగించడంపై తాము ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. మేం స్టే ఇవ్వబోవడంలేదు. పార్లమెంటులో చేసిన శాసనంపై మేం స్టే ఇవ్వలేం అంటూ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం తేల్చి చెప్పింది. అయితే, ఈ అంశంలో వివరణ ఇవ్వాలంటూ కేంద్రానికి, ఇతరులకు నోటీసులు ఇవ్వగలమని స్పష్టం చేసింది. అలాగే, ఏప్రిల్ లోగా సమాధాం ఇవ్వాలని కేంద్రానికి సుప్రీం నోటీసులు ఇచ్చింది.

# యువతకు స్ఫూర్తి వివేకానంద: లోకేష్

అమరావతి: వివేకానంద జయంతి సందర్భంగా యువతకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుభా కాంక్షలు తెలిపారు. ఆమహనీయుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. యువతకు స్ఫూర్తి,ఆధ్యాత్మిక జ్యోతి, మనదేశ కీర్తి స్వామి వివేకానంద అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకుని జరుపుతున్న జాతీయయువజన దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. యువ శక్తికి దేశభక్తిని నూరిపోసిన చైతన్య మూర్తి వివేకానందుని ప్రసంగాలు సదా ఆచరణీయమని కొనియాడారు.





# తెలుగుజాతికి స్వర్ణయుగం -సంక్రాంతి సంకల్పం

## తెలుగు ప్రజలకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

*(మొదటి పేజీ తరువాయి)*

రాష్ట్రంలో గత 5 ఏళ్ల విధ్వంస పాలనతో ప్రతి ఒక్కరి జీవితం చీకటి మయం అయ్యింది. ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల్లేవు. నిత్యావసర వస్తువుల ధరలు పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీశాయి. ఉపాధి, ఉద్యోగాలు లేని కుటుంబాలు, అస్తవ్యస్తమైన రోడ్లు, భయపెడుతున్న ఆర్టీసీ చార్జీలు గ్రామాల్లో పండుగ శోభను దెబ్బతీశాయి. నేడు ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా పండుగ జరుపుకోలేని దుస్థితిలోకి ప్రభుత్వం ప్రజలను నెట్టివేసింది. ప్రతి పేద కుటుంబం పండగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో నాటి తెలుగుదేశం హయాంలో సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ కానుకలు ఇచ్చాం. ఈ ప్రభుత్వం వాటిని కూడా రద్దు చేసి పండుగ సంతోషాలను ప్రజలకు దూరం చేసింది.

ప్రభుత్వ విధ్వంసకర, విద్వేష విధానాలతో ఉపాధి కూడా దొరక్క యువత రోడ్డున పడింది. మహిళలకు రక్షణలేకుండా పోయింది.బడుగు బలహీనవర్గాల సంక్షేమాన్ని అటకెక్కించారు. ఈ చీకట్లు పోయేలా, ఈ సంక్రాంతి నుంచి కొత్త కాంతి ప్రజల జీవితాల్లో వచ్చేలా మన అడుగులు పడాలని ఆకాంక్షిస్తున్నా. బంధువులు,మిత్రులు, కుటుంబ సభ్యులు అంతా కలుసుకునే సంక్రాంతి పండుగ సమయం కొత్త మార్పుకు బాటలు వేయాలి.

సమాజ హితం, రాష్ట్ర ప్రగతి గురించి ఆలోచించి సంక్రాంతి సంకల్పం తీసుకోవాలని కోరుతున్నా. 5ఏళ్ల రాతి యుగపాలనకు ముగింపు పలుకుతూ... స్వర్ణయుగానికి నాంది పలికేలా ప్రజలంతా సంక్రాంతి సంకల్పం తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నా. మీ, మీ బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం అడుగులు వేసేందుకు ఇది సరైన సమయం. రండి! కదలి రండి! రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు మేము చేసే పోరాటంలో భాగస్వాములవ్వండి. చేయి చేయి కలిపి స్వర్ణయుగం వైపు పయనిద్దామని చంద్రబాబు పిలుపు ఇచ్చారు. తెలుగు ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# కేశినేని నానికి కౌంట్ డౌన్ మొదలైంది: బుద్దా

- **నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదు**
- **చంద్రబాబును, లోకేష్‌లను విమర్శించే స్థాయి నీకు లేదు**
- **నాని పెద్ద అవినీతి పరుడు... నిరూపించేందుకు నేను సిద్ధం**

విజయవాడ (చైతన్యరథం): టీడీపీ వీడి జగన్‌తో జతకట్టిన విజయవాడ ఎంపీ కేశినేని నానికి కౌంట్ డౌన్ మొదలైందని, తనస్థాయి మరిచి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, లోకేష్ లపై నోరు పారేసుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న హెచ్చరించారు. కేశినేని నాని ఓ ఛీటర్, క్యారెక్టర్ లెస్, ఊసరవెల్లి, ఒళ్లు బలిసికొట్టుకుంటున్నాడు అని తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. 2009 నుంచి 2024 వరకు కేశినేని నాని తిరగని పార్టీ అంటూ లేదని, గతంలో లగడపాటికి ఫోన్ చేసి కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమైయ్యారని అన్నారు. కేశినేని నాని పెద్ద అవినీతి పరుడు అని, ఆయన అవినీతిని నిరూపించేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని వెంకన్న సవాల్ చేశారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడలో బుద్దా



వెంకన్న మీడియాతో మాట్లాడుతూ... కేశినేని నాని బ్యాంకుల నుంచి తీసుకున్నఅప్పెంత? తిరిగి చెల్లించింది ఎంత? తాను తీసుకున్న బ్యాంకుల అప్పుల వివరాలు కేశినేని నాని వెల్లడించగలరా..? అని నిలదీశారు. కేశినేని నాని ఇప్పటికే అనేక కబ్జాలు చేసిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నిం చారు. టీడీపీలో ఉండగా ఏనాడూ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లతో కలిసి పనిచేయలేదని, తన అహం కోసం నాని ఎంతకైనా దిగజారతాడన్నారు. కేశినేని నానికి భయం పట్టుకుందని కాబట్టే దేవినేని అవినాష్‌ను పక్కనపెట్టుకుని తిరుగుతున్నారని అన్నారు. వారం రోజులకింద వరకు జగన్ పనిఅయి పోయిందని చెప్పిన కేశినేని నాని... పార్టీలో చేరిన వెంటనే వైసీపీ నుంచి ఎంపీ టిక్కెట్ ఇచ్చారంటే ఎంత ముందస్తు వ్యూహం ప్రకారం నాని పార్టీ మారిపోయారో అర్ధమౌతుందన్నారు. రెండుసార్లు పార్టీ బీ ఫామ్ ఇచ్చి ఎంపీగా అవకాశం ఇచ్చిన చంద్రబాబును, లోకేష్‌లను బూతులు తిట్టడం దుర్మార్గమని, ఆయనలా తాము సైతం తిట్టగలమని కానీ తమకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. విజయవాడ అభివృద్ధికి చంద్రబాబు కృషి చేస్తే అంతా తానే చేసుకున్నానని నాని బిల్డప్ ఇచ్చారని, ఎంతో సౌమ్యుడైన చంద్రబాబు వద్దే నాని పనిచేయలేకపోతే... అహంకారానికి బ్రాండ్ అంబాసిడర్ అయిన జగన్ వద్ద నాని ఎంతో కాలం ఉండలేరని అన్నారు.టీడీపీలో ఉన్నప్పుడు తమను అనేక సార్లు నాని అవమానించినా చంద్రబాబుపై గౌరవంతో ఆయనను ఏం అనలేదని, ఇకపై చూస్తూ ఊరుకునేదిలేదన్నారు. తన వ్యాపారాల్లో అధికంగా నష్టాలు రావడం వల్లే నాని వ్యాపారాలు వదిలేశారని అన్నారు. నిన్నటి వరకు కేశినేని నాని వెంట ఉన్న ఆయన అనుచరులు... ఇప్పుడు ఆయన వెంట లేరని, కేశినేని నానిని తిరస్కరించిన కార్యకర్తలకు సెల్యూట్ చేస్తున్నాను అని బుద్దావెంకన్న వ్యాఖ్యానించారు.

# జగన్‌రెడ్డి పాలనలో వివేకానంద ఆత్మ ఘోషిస్తోంది

**జాబు రావాలంటే మళ్లీ బాబు రావాలి**
**టీడీపీ-జనసేన కూటమికి పట్టం కట్టేందుకు యువత సిద్ధంగా ఉన్నారు**
**- శ్రీరామ్ చినబాబు**

మదనపల్లె, చైతన్యరథం: వైసీపీ పాలనలో యువతకు జరిగిన అన్యాయం చూసి స్వామి వివేకానంద ఆత్మ ఘోషిస్తోందని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ధ్వజమెత్తారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం నాడు మదనపల్లెలో వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సంధర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు 2.30లక్షల ఉద్యోగాలు భర్తీ, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అన్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పి నిరుద్యోగుల్ని నిలువునా ముంచారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి 5 ఏళ్ల ముగుస్తున్నా... ఇంతవరకు ఒక్క జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం గ్రాడ్యుయేట్లలో 24శాతం నిరుద్యోగంతో దేశంలోనే ఏపీ ప్రథమస్థానంలో ఉంది. రాష్ట్రంలో పట్టభద్రుల నిరుద్యోగిత జాతీయ సగటు కంటే 11శాతం అధికంగా ఉంది. నాలుగున్నరేళ్ల నుంచి రాష్ట్రంలో యువతకు ఉపాధి, ఉద్యోగాలు లేక పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు, మరికొంత మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఉపాధి లేక నాలుగేళ్లలో 1800మందికిపైగా మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. బీహార్, పశ్చిమ బెంగాల్ రెండు రాష్ట్రాల్లో కలిపి నిరుద్యోగుల ఆత్మహత్యల కంటే ఏపీలోని నిరుద్యోగుల ఆత్మహత్యలే ఎక్కువ. డిగ్రీ, పీజీ, బీటెక్, ఎంటెక్ వంటి కోర్సులు చదివి కొంత హమాలీ పనులు, పొలం పనులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. లక్షకుపైగా ఎస్సీ,ఎస్టీ,బ్యాక్ లాగ్ పోస్టులు ఖాళీలున్నా. భర్తీ చేయకుండా ఆవర్గాల యువతకు




ద్రోహం చేశారు. టీడీపీ 5 ఏళ్ల పాలనలో రెండు సార్లు డీఎస్సీ నిర్వహించి 17591 ఉద్యోగాలు ఇచ్చాం. కానీ ప్రతి ఏటా డీఎస్సీ జరుపుతామని చెప్పిన జగన్ నాలుగున్నరేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. ఎన్నికల ముందు గ్రూప్ 1,2ఉద్యోగాల పేరుతో యువతను వంచించేందుకు సిద్ధమయ్యారు. నాడు హోదాతోనే ఉద్యోగాల విప్లవం అన్న జగన్ నేడు హోదా ఎందుకు నోరు మెదపటం లేదు? వైసీపీ ఎంపీలు ప్రధాని కాళ్లకు మొక్కటం తప్ప ఏనాడైనా పార్లమెంట్‌లో హోదా గురించి కేంద్రాన్ని ప్రశ్నించారా? టీడీపీ పాలనలో పరిశ్రమల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 10లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే కాక రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులతో 34 లక్షల మంది యువతకు ఉపాధి, ఉద్యోగాలకు ప్రణాళికలు సిద్ధం చేసింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టుబడులు తీసుకురాకపోగా కమీషన్లకోసం ఉన్న కంపెనీలను తరిమేసి 34లక్షల మంది యువకుల భవిష్యత్ ను నాశనం చేసింది. ఇకనైనా యువత మేల్కోకుంటే రాష్ట్రం అధోగతి పాలే. జాబు రావాలంటే మళ్లీ బాబు రావాలని వచ్చే ఎన్నికల్లో యువత టీడీపీ జనసేన కూటమికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని శ్రీరామ్ చినబాబు అన్నారు.

# అతని పంథా
# చీకటి దందా..

- నెల్లూరు నయీంగా నల్లపురెడ్డి • ఇదీ వైసీపీ ఎమ్మెల్యే ప్రసన్న అవినీతి పద్దు
- చదివింది డిగ్రీ.. దోపిడీలో డాక్టరేట్ • సొంత జాగీరుగా కోవూరు సెగ్మెంట్
- ఇలాకాలో ఏ పనికైనా కప్పం కామన్ • గోవా నుంచి కోవూరుకు లిక్కర్ ఛానెల్



## వెయ్యి కోట్లకు పడగలెత్తిన నల్లత్రాచు

అమాయక నవ్వుల వెనుక అంతుచిక్కని అవినీతి. మెత్తని చూపుల వెనుక విషపూరిత కాఠిన్యం. ప్రతి అడుగులోనూ అరాచకత్వం, ఆలోచనల్లో దోపిడీతనం. మొత్తంగా అతను - మనిషి రూపంలో కనిపించే విషసర్పం. అతని కాటుకు ఒకరో ఇద్దరో కాదు, మొత్తం అసెంబ్లీ నియోజకవర్గమే నిర్వీర్యమైంది. అతని పేరు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి. అతని ఇలాకా కోవూరు. అతనికి కొండంత అవినీతి అండ జగన్మోహన్ రెడ్డి. ఒకప్పుడు - నల్లపురెడ్డి నిరుపేద. అప్పులోళ్ల వత్తిళ్లు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితికెళ్లాడు. ఇప్పుడు - వెయ్యి కోట్లకు పడగలెత్తాడు. నెల్లూరు జిల్లా కోవూరు ప్రసన్నకుమార్ జాగీరు. రాజకీయ అరాచకాలే అతన్ని అంతటివాడిని చేశాయి. కొన్నేళ్ల క్రితం తెలంగాణలో భూకబ్జాలు, దోపిడీలతో సంచలనం సృష్టించిన నయీంని మించిపోయాడు. సింపుల్‌గా చెప్పాలంటే నెల్లూరు నయీం నల్లపురెడ్డి.

2019లో రూ.50 కోట్లమేర అప్పుల భారంతో వ్యక్తులకు, బ్యాంకులకు ముఖం చాటేశాడు. హైదరాబాద్, బెంగుళూరుల్లో తలదాచుకున్నాడు. అధికారంలోకి వచ్చిన వైసీపీ అండదండలందడంతో -దందాను తన పంథా చేసుకున్నాడు. ఇసుక తిన్నాడు. మట్టి మింగాడు. అడ్డదారుల్లో మద్యం పారించాడు. నియోజకవర్గంలో ప్రతి పనికీ రేటు పెట్టి ట్యాక్స్ వసూలు చేశారు. రైతునుంచి ధాన్యం కొనుగోలూ.. నిరుద్యోగికి అవుట్‌సోర్సింగ్ పోస్టింగూ.. ఇలా ఏది జరగాలన్నా ఎమ్మెల్యేను ప్రసన్నం చేసుకోక తప్పని స్థితి. నిజాం కాలేజీలో బీఏ చదివిన ప్రసన్న.. అవినీతిలో మాత్రం డాక్టరేట్ చేశాడు. ఆదాయంలో రాజకీయ అండనిచ్చిన జగన్‌ను మించిపోవాలన్నది నల్లపురెడ్డి ఆశయం. వెయ్యికోట్లకు పడగలెత్తిన నల్లపురెడ్డి.. టార్గెట్‌ను త్వరలోనే దాటేస్తారని అనుయాయులే గొప్పగా చెప్పుకుంటారు.

### బడుగు రైతులూ బాధితులే

బడుగు రైతుల పంటకు మద్దతు ధర దక్కకుండా చేసి కోట్లు వెనకేస్తున్న నీచ చరిత్ర ప్రసన్నకుమార్‌ది. బెదిరింపులతో రైతుల నుంచి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసి, అధిక రేటుకు ప్రభుత్వరంగ సంస్థలకు అంటగట్టి ప్రతి సీజన్‌లో రూ.30 కోట్లు వెనకేయడం, ఆ సొమ్ముతో హైదరాబాద్, బెంగళూరుల్లో వ్యాపారాలు చేయడం ఎమ్మెల్యేకే చెల్లింది. ధైర్యం చేసి రైతులు నిలదీస్తే వారిమీద అక్రమ కేసులు, వేధింపుల పర్వానికి తెరలేపడం కోవూరులో పరిపాటి.

### గోవా టు కోవూరు లిక్కర్ ఛానెల్

గోవా, పాండిచ్చేరి నుంచి భారీగా డ్యూటీ ఫ్రీ లిక్కర్‌ను తీసుకొచ్చి ఇలాకాలో అక్రమ అమ్మకాలు చేపట్టడం ఈయనకు నిత్యవ్యాపకం. ఈ తతంగాన్ని ఎమ్మెల్యే అనుచరుడు అనిల్‌కుమార్ నిర్వహిస్తూ ఏటా రూ.200 కోట్ల లాభాలు ఆర్జిస్తున్నాడు. సర్కారీ దుకాణాల్లో సైతం గోవా లిక్కర్ ఏరులవుతున్నా, అధికారులు అటువైపు చూడలేని పరిస్థితి. మద్యం దందా సొమ్ముతో హైదరాబాద్‌లో 10 ఎకరాల భూమి ఇటీవలే కొనుగోలు చేశారన్న కథనాలు వినిపిస్తున్నాయి.

### బ్యాంకులకూ టోకరా

దొంగ పత్రాలు సృష్టించడం, ఫోర్జరీలు చెయ్యడంలో వైసీపీ నేతలు దిట్టలన్నది జగమెరిగిన సత్యం. అయితే ఎమ్మెల్యే నల్లపురెడ్డి ఒకడుగు ముందుకేసి నకిలీ పత్రాలనే బ్యాంకులో తాకట్టు పెట్టి రూ.20 కోట్లమేర రుణం తీసుకుని ఎగనామం పెట్టాడు. దీంతో ప్రసన్న పేరెత్తితే బ్యాంకు మేనేజర్లు పరుగులు పెడుతున్నారు. ఎస్‌బీఐ నుంచి ఆరుగురు మేనేజర్లు వచ్చిన వారానికే ట్రాన్స్‌ఫర్ చేయించుకుని జిల్లా వదిలేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వవ్వేరు కో-ఆపరేటివ్ బ్యాంకుకు అనుచరులతో కలిసి రూ.10 కోట్లకు ఎగనామం పెట్టిన వైనం నియోజకవర్గ విదితమే.

కాంట్రాక్టర్లనూ వదల్లేదు. జగన్‌రెడ్డి క్విడ్‌ప్రోకో ద్వారా లక్షల కోట్లు వెనకేస్తే.. నల్లత్రాచు ప్రసన్నకుమార్ రెడ్డి పర్సంటేజీలతో దందా కొనసాగించాడు. మలిదేవి కాలువ పనుల్లో 25 శాతం (రూ.80 కోట్లు), ఎఫ్‌డీఆర్ పనుల్లో 60 శాతం (రూ.96 కోట్లు), షుగర్ ఫ్యాక్టరీ భూముల్లో రూ.100 కోట్లు, కనిగిరి భూముల్లో గ్రావెల్ ద్వారా రూ.90 కోట్లు, పౌరసరఫరాల కాంట్రాక్టర్ వద్ద రూ.70 కోట్లు, కరోనా సమయంలో నల్లపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సుమారు పది కోట్ల ప్రజా విరాళాలు మింగేసిన వైనం నియోజకవర్గ విదితమే. తెదేపా హయాంలో ఇరిగేషన్ పనులు క్యూబిక్ మీటర్‌కు 43 రూపాయిలు ఉంటే.. ప్రస్తుతం ఎమ్మెల్యే పెట్టిన రేటు రూ.230. ప్రతి ఇరిగేషన్ పనిలో ఎమ్మెల్యే వాటా 20 శాతం.

### జగనన్న లే అవుట్లకూ తూట్లు

జగనన్న లేఅవుట్ల కింద ఇళ్ల స్థలాలు ఇవ్వడం నుంచి భూసేకరణ వరకు అన్ని దశలోనూ పెద్ద ఎత్తున అవినీతి చోటుచేసుకున్నదన్నది జనమెరిగిన సత్యం. లేఅవుట్లు వేసే ప్రాంతంలో అనుచరులతో ముందుగానే పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేయించి.. వాటిని తిరిగి ప్రభుత్వానికి అమ్మి కోట్లు వెనకేశాడు. పైగా స్థలాల్ని మెరక చేసే సాకుతో మరో రూ.20 కోట్లు మింగేశాడు. బోనసుగా.. లబ్ధిదారుల నుంచీ లక్షలు వసూలు చేయడం నల్లపురెడ్డికే సాధ్యమైంది.

### ఎస్-ట్యాక్స్ వసూలు

నియోజకవర్గంలో జరిగే ప్రతి పనికీ నల్లపురెడ్డికి ఎస్- ట్యాక్స్ చెల్లించాల్సిందే. ఇదీ అనధికార ధరల పట్టిక.

1. టీచర్ ట్రాన్స్‌ఫర్లకు రూ.10 లక్షలు
2. లేఅవుట్ వెయ్యాలంటే ఎకరాకు రూ.20 లక్షలు
3. మిల్లర్ల నుంచి రూ.15 లక్షలు
4. రిజిస్ట్రేషన్ ఆఫీసుల నుంచి రూ.10 లక్షలు
5. పోలీసుల పోస్టింగ్‌కు 10 నుంచి 20 లక్షలు
6. కాంట్రాక్టర్ల నుంచి రూ.కోటి పనికి 10శాతం
7. అంగన్‌వాడీ పోస్టుకు రూ.5 లక్షలు
8. ఆపరేటర్ పోస్టుకు రూ.3 లక్షలు

### కబ్జాల పర్వం

నియోజకవర్గంలో ప్రభుత్వ భూములే కాదు, రైతుల భూములూ వదల్లేదు. అడంగల్‌లో పేర్లు మార్చి స్వాహా చేసిన సంఘటనలెన్నో. ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో 300 ఎకరాలకు పైగా అసైన్డ్ భూములున్నాయి. ఖాళీ స్థలాలు కనిపిస్తే పట్టాలు సృష్టించి కబ్జా చేయడం ఇక్కడ పరిపాటి. విడవలూరులో 18 ఎకరాల పంట భూమి, ఇందుకూరుపేటలో 25 ఎకరాల రైతుల భూములు, కొవ్వూరు, బుచ్చి తదితర ప్రాంతాల్లో 100 ఎకరాలకు పైగా భూములు అన్యాక్రాంతమైన కథనాలు ఇక్కడ వినిపిస్తున్నాయి. విడోస్ హోమ్ ఫౌండేషన్‌కు చెందిన 7 ఎకరాల భూమినీ వదల్లేదన్న కథనాలు లేకపోలేదు. గుంట పోరంబోకులను పూడ్చడానికి వీల్లేదన్న సుప్రీంకోర్టు తీర్పును తుంగలోతొక్కి, నల్లత్రాచు ఆధ్వర్యంలో యథేచ్ఛగా పూడ్చి వెంచర్లు వేశారు. రాజుపాలెం ప్రభుత్వ భూముల్లో లే అవుట్లు వేసి స్థలాలు అమ్మి రూ.20 కోట్లు వెనకేశాడు. చెప్పుకుంటూ పోతే నియోజకవర్గంలో నల్లపురెడ్డి ఆగడాలు పెద్ద గ్రంథమే అవుతుంది.

### రియల్ ఎస్టేట్ మాఫియా..

ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు వేయాలన్న ఆలోచన ఎవరికైనా వస్తుందా? ప్రసన్నకుమార్‌రెడ్డికి వచ్చింది. ప్రభుత్వ భూముల్లో, అసైన్డ్ భూముల్లో లేఅవుట్లు వేసి వ్యాపారం చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ మాఫియాకు కోవూరును అడ్డాగా మార్చి వందకు పైగా అక్రమ లేఅవుట్లను ఏర్పాటు చేశారు. నెల్లూరు-బళ్లారి-ముంబై జాతీయ రహదారి (ఎస్‌హెచ్ 67)కి ఆనుకుని పెద్దఎత్తున అక్రమ లేఅవుట్లను ఏర్పాటు చేశారు. ఇందులో రూ.100 కోట్ల మేర మిగుల్చుకున్నట్టు లెక్కలు వినిపిస్తున్నాయి.

### అనుచరుల ఆగడాలు

ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు బుచ్చి సుర శ్రీనివాస రెడ్డి ఓవర్ బ్యాంక్‌లో నిధులు 3 కోట్లు గోల్‌మాల్ చేశాడు. మరో ముఖ్య అనుచరుడు, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతి అక్రమ మైనింగ్‌లో దిట్ట. ఎర్ర బంగారం అని పిలువబడే ఎర్రమట్టి గ్రావెల్ కొడవలూరు మండలంలో విరివిగా దొరుకుతుంది. ఈ మైనింగ్ మొత్తాన్ని అనుచరులకు అప్పగించాడు. ఎమ్మెల్యే మరో ముఖ్య అనుచరుడు, ఆప్కాబ్ చైర్మన్ అనిల్‌బాబు విడవలూరు మండలం రామతీర్థం, రామచంద్రపురం, ఊటుకూరు గ్రామాల్లో సముద్ర తీర ప్రాంత సోషల్ ఫారెస్ట్ భూమి 300 ఎకరాలు ఆక్రమించి, వాటిలో రొయ్యల చెరువులు వేసి ఎమ్మెల్యేకి కోట్ల రూపాయల్లో వాటాలు అప్పజెపుతున్నారు. ఇంతింత కాదయా ఎమ్మెల్యే దందా అని చెప్పుకోడానికి పైన చెప్పుకున్నవి మచ్చుకు మాత్రమే.




### భారీగా ఇసుక దోపిడీ..

కనిగిరి రిజర్వాయర్, విడవలూరు, ఇందుకూరు, కోవూరు, బుచ్చి ప్రాంతాల్లో పెద్దఎత్తున ఇసుకను తినేసిన నల్లపురెడ్డి రూ.300 వెనకేసిన విషయం తీరం మొత్తం కథలు కథలుగా వినిపిస్తుంది. కాలువలు, నదులు దశ, దిశను కోల్పోయే స్థాయిలో ఇసుక తవ్వకాలు జరిపారన్న అభియోగాలు లేకపోలేదు. అక్రమ తవ్వకాల కారణంగా ఇళ్లలోకి వరద నీరు వచ్చి ప్రజలు తీవ్రంగా నష్టపోయిన వైనం కోవూరు చరిత్రలో ఇదే ప్రథమం. రోజుకి 100 లారీల మేర ఇసుకను రేయింబవళ్లు యథేచ్ఛగా తరలిస్తూ సహజ వనరులను కొల్లగొట్టిన వైనం జగద్విదితమే.

# రాష్ట్రంలో గతితప్పిన మహిళా రక్షణ!

- జగనన్న చెలగాటం.. చెల్లికి ప్రాణ సంకటం
- దిశా, దశ కరవై దీనస్థితిలో చెల్లెమ్మలు
- జగన్ పాలనలో 2.45 లక్షల బాధితులు
- వైఫల్యాలను ఎండగట్టిన ఎన్‌సీఆర్‌బీ నివేదిక
- మహిళలపై నేరాల్లో దేశంలోనే ఏపీ టాప్
- మహిళలపై సైకో మూకల లైంగిక దాడులు
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే బెదిరింపులు
- సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో ట్రోలింగ్

అన్నా అని నోరారా పిలుస్తున్న చెల్లెళ్లను జగన్‌రెడ్డి గాలికొదిలేశాడు. చెల్లెమ్మా అన్న పిలుపు పెదాలపైనే గానీ, గుండెలోతుల్లో ఉండదని తన నిర్లక్ష్య ప్రవర్తనతో చెప్పకనే చెబుతున్నాడు. అభివృద్ధిలో ఏపీని బాటం ప్లేస్‌కి చేర్చిన జగన్‌రెడ్డి -మహిళలపై నేరాల్లో మాత్రం రాష్ట్రాన్ని టాప్ ప్లేస్‌లో కూర్చోబెట్టాడు. ఇవి జగన్ ప్రత్యర్థులు పుట్టించిన కట్టుకథ కాదు, నేషనల్ క్రైమ్ బ్యూరో గణాంకాలు వెల్లడిస్తున్న కఠిన వాస్తవాలు.

నా అక్కచెల్లెమ్మలు, నా ఆడబిడ్డలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పే మాటలకు వాస్తవాలకూ ఎంత తేడా ఉందో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అకృత్యాలే సాక్ష్యం. జగన్‌రెడ్డి నిర్లక్ష్యం, పోలీస్ వైఫల్యం కారణంగా గడచిన ఐదేళ్లలో మహిళపై 2,04,414 నేరాలు జరిగాయి. వైసీపీ పాలనలో మహిళలు, చిన్నారులపై జరిగిన దారుణాలపై నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(2023) వెల్లడించిన వాస్తవాలను చూస్తే గుండె గొంతులోకొస్తుంది. మహిళా భద్రత విషయంలో జగన్‌రెడ్డికి ఏపాటి చిత్తశుద్ధి ఉందో కళ్లకు కడుతుంది. ఎన్‌సిఆర్‌బి గణాంకాల ప్రకారం ఒక్క 2022లోనే మహిళలపై 25,503నేరాలు జరిగాయి. 601 అత్యాచారాలు, 180 అత్యాచారయత్నం ఘటనలు వెలుగుచూశాయి. దళిత మహిళ హోంమంత్రిగా ఉన్నప్పటికీ 248 మంది దళిత మహిళలపై తీవ్రమైన దాడులు జరగ్గా, 58మంది దళిత మైనర్లు అత్యాచారానికి గురికావడం జగన్‌రెడ్డి పాలనలో భద్రతా వైఫల్యానికి నిదర్శనం. అలాగే జాతీయస్థాయిలో మహిళలపై నేరాల పెరుగుదల రేటు 66.4శాతం కాగా, ఏపీలో మాత్రం 96.2శాతం నమోదు కావడం మహిళా భద్రతకు జగన్‌రెడ్డి ఇచ్చే ప్రాధాన్యతను తెలియజేస్తోంది. వైసీపీ పాలనలో 30,196 మంది.. 22,278 మంది మహిళలు, 7,918 మంది చిన్నారులు మిస్సయ్యారు. 2019తో పోలిస్తే 2022 నాటికి మహిళల అదృశ్యం ఘటనలు 43.45శాతం, చిన్నారుల అదృశ్యం ఘటనలు 53.61 శాతం పెరగడం మహిళా రక్షణలో జగన్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాన్ని తేటతెల్లం చేస్తుంది. కళ్ల ముందే ఇన్ని నేరాలు జరుగుతుంటే రాష్ట్రంలో నేరాలే లేవని సాక్షాత్తు డీజీపీ చేతనే వార్షిక నివేదిక ఇప్పించడం జగన్‌రెడ్డి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం.

**ఏపీని టాప్ ప్లేస్‌లో నిలిపిన జగన్**

మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో ఏపీ దేశంలోనే మొదటిస్థానంలో నిలిచిందని చెప్పడానికి సిగ్గుపడాలి. ఈ తరహా నేరాలు దేశంలో 2022లో 8,972 నమోదుకాగా వాటిలో ఒక్క ఏపీలోనే 3,145 (35.05 శాతం) కేసులు రావడం ఆందోళన కలిగించే అంశం. మహిళలను అవమానించినట్లు నమోదైన కేసుల్లో 11.9రేట్‌తో దేశంలోనే ఏపీ టాప్‌లో నిలిచింది. 18 ఏళ్లలోపు బాలికలపై జరుగుతున్న అత్యాచార కేసుల్లో ఏపీ రెండోస్థానంలో ఉంది. జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వే లెక్కల ప్రకారం రాష్ట్రంలో 15నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న 12.6 శాతం బాలికలు గర్భం దాల్చుతున్నారు. ఈ దారుణాల్లో దేశంలోనే ఏపీ మూడో స్థానంలో ఉంది. ఇండియా టుడే సర్వే ప్రకారం ఏపీలో 1,33,447మంది వ్యభిచార కూపంలో చిక్కుకున్నారు. ఈ అమానుషాల్లో ఏపీది దేశంలోనే రెండో స్థానం.

## జగన్ నిర్లక్ష్యమే పెద్దశాపం

పాలనను గాలికొదిలేసి రాజకీయ లబ్ధి కోసం ప్రత్యర్థుల గొంతు నొక్కే పనిలో జగన్‌రెడ్డి బిజీగా ఉండటం వల్లే రాష్ట్రంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. దిశా చట్టం అతీగతీ లేదు. మహిళా కమిషన్ ఉందో లేదో తెలియని పరిస్థితి. ఐదేళ్లుగా గంజాయి, మాదక ద్రవ్యాలకు అడ్డాగా ఏపీ, అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్‌గా జగన్ రెడ్డి నివాసం తాడేపల్లి నిలిచాయి.

ముఖ్యమంత్రి ఇంటి సమీపంలోని సీతానగరం ఘాట్ దగ్గర ఎస్సీ యువతిపై అత్యాచారం జరిగి మూడేళ్లు దాటినా నిందితుడు వెంకటరెడ్డిని నేటికీ అరెస్ట్ చేయ లేదు. విశాఖలో దళిత యువతిపై గ్యాంగ్ రేప్ చేసిన 10మంది మృగాళ్లపై చర్యల్లేవ్. అత్యాచారాలు, అదృశ్య ఘటనలపై బాధిత మహిళల కుటుంబీలే స్వయంగా వెళ్లి ఫిర్యాదు చేసినా పోలీసులు కేసు నమోదు చేయడం లేదు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన వినిపిస్తే చాలు అఘమేఘాల మీద వారికి నోటీసులు ఇచ్చి గృహ నిర్బంధాలు చేసే పోలీసులు బాధితులను పట్టించుకోవడం లేదు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న మహిళా నేతలపై సోషల్ మీడియాలో అత్యంత నీచంగా ట్రోల్ చేస్తున్నా పోలీసులు చర్యలు తీసుకోవడంలేదు. మొత్తంగా జగన్‌రెడ్డి ఉదాసీనత మహిళలకు పెద్ద శాపంగా మారుతోంది.

## యువత అండతోనే అరాచక వైసీపీతో బలంగా పోరాడుతున్నా: పవన్

అమరావతి: యువత అండతోనే అరాచక, నేరపూరిత వైసీపీతో బలంగా పోరాడుతున్నానని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో 'జనసేనానితో గ్లాసు టీ'కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ యువతీ, యువకుల ఆలోచనలు విన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... శక్తివంతమైన యువ సమూహం అండ నాకు ఉంది. నాకు నిరంతరం వెన్నంటి ఉండేది యువత బలమే. సగటు మనిషి ఆవేదనలు తీర్చాలంటే చట్టసభల్లో మన గొంతు బలంగా వినబడాలి. నవతరం ఆలోచనలు ప్రభావితం చేసేలా ఉండాలి. యువతకు భరోసా కల్పించేలా ప్రజాపాలసీలను తీసుకువస్తాం. యువతరానికి కచ్చితంగా నేను పూర్తిస్థాయిలో అండగా నిలిచే బాధ్యత తీసుకుంటానని పవన్ కళ్యాణ్ తెలిపారు.

**వైసీపీ ప్రభుత్వం హయాంలో విచ్చలవిడిగా గంజాయి**

రాజధానితో పాటు అన్ని జిల్లాల్లోనూ ఆర్థిక అభివృద్ధి జరగాలి. అన్నిప్రాంతాల్లో అవకాశాలు ఉండాలి. ఈ దిశగా నేను ఆలోచిస్తాను. కేవలం ఐటీ సెక్టార్ మాత్రమే గౌరవప్రదమైనది, ఉన్నతమైనది అనే ఆలోచన కాకుండా..వ్యవసాయం, వ్యాపారం ఇతర రంగాలు కూడా అద్భుతమైనవి అనేలాతీర్చిదిద్దాలి. నేను అధికారంలోకి వస్తే ఇది చేస్తాను అది చేస్తాను... అని చెప్పను. అందరికీ ఉపయోగపడే పనులుమాత్రం కచ్చితంగా చేస్తానని మాట ఇస్తున్నాను. వైసీపీ ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోంది. ఇది నేరాలకు ప్రధాన మూలం. గంజాయి మత్తులో నేరాలు పెరిగాయి. నేరాలను అరికట్టాలంటే ముందుగా గంజాయిమూలాలను కట్టడి చేయాలి. అధికారంలోకి వచ్చాక యువత గొంతుక అవుతా. నేను యువత చెప్పే ప్రతి ఆలోచనలను జాగ్రత్తగా వింటాను. అవసరమైతే అన్నీ ఆలోచించి ప్రజా పాలసీగా తీసుకొస్తాను. వచ్చే ప్రభుత్వంలో జవాబుదారీతనం తీసుకువస్తా. యువతకు మంచి భవిష్యత్ ఇచ్చేలా భరోసా ఇస్తామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

## ఎంపీ రఘురామ విషయంలో సుప్రీం మార్గదర్శకాలు పాటించాలి: హైకోర్టు

అమరావతి: ఎంపీ రఘురామకృష్ణరాజు విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటించాల్సిందేనని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టం చేసింది. సంక్రాంతి పండుగకు తన సొంత నియోజకవర్గం నరసాపురానికి వెళుతున్న తనపై పోలీసులు తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేసే అవకాశం ఉందని ఎంపీ రఘురామకృష్ణ రాజు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. చట్ట నిబంధనలు పాటించేలా అధికారులను ఆదేశించాలని ఆయన తన పిటిషన్లో కోరారు. పిటిషన్ పై శుక్రవారం విచారణ జరిపిన హైకోర్టు ఎంపీపై ఎలాంటి ఫిర్యాదులున్నా సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. కేసు పెట్టాలంటే నోటీసులు ఇవ్వాలని తెలిపింది. పిటిషనర్ తరఫున సీనియర్ లాయర్ వైవీ రవిప్రసాద్, ఉమేశ్ చంద్ర వాదనలు వినిపించారు.

# తిరగబడ్డ వైసీపీ ఎమ్మెల్యేలు

- పార్టీ అధినాయకత్వంపై ఆగ్రహం
- పెత్తందారుల పార్టీ అంటూ విమర్శలు
- బీసీలకు గుర్తింపు లేదంటూ నిప్పులు
- వేరే పార్టీలవైపు చూపులు



అమరావతి, చైతన్యరథం: వైసీపీలో ముసలం ఇంకా చల్లారలేదు. ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా పార్టీ అధినాయకత్వంపై తిరగబడుతున్నారు. తమకు టిక్కెట్లు నిరాకరించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. బహిరంగంగానే పార్టీపైన, ముఖ్యమంత్రి పైన విమర్శలు గుప్పిస్తున్నారు. రోజురోజుకూ ఈ సంఖ్య పెరుగుతోంది. ఇప్పటికే ఎమ్మెల్యేలు ఆళ్ల రామకృష్ణారెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, కర్నూలు ఎంపీ సంజీవ్‌కుమార్, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ, సీ రామచంద్రయ్య పార్టీకి గుడ్‌బై చెప్పారు. తమకు సీట్లు నిరాకరించడంపై జొన్నలగడ్డ పద్మావతి, ఎంఎస్ బాబు, సుధాకర్‌బాబు లాంటి ఎమ్మెల్యేలు బహిరంగంగా విమర్శలు గుప్పించారు. వారికి కొంత సర్దిచెప్పడంతో కొంత కాలం వెనక్కి తగ్గారు. తాజాగా గురువారం మూడో జాబితా విడుదల చేసిన తర్వాత మరికొంత మంది ఎమ్మెల్యేలు వైసీపీ అధినాయకత్వంపై నిప్పులు కక్కుతున్నారు. ముఖ్యంగా వైసీపీలో సామాజిక న్యాయం లేదని, బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలను బానిసలుగా చూస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారథి తాను చేసిన తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. తనకు అర్హత ఉన్నా మంత్రి పదవి ఇవ్వలేదని, ప్రతిపక్షాలపై దౌర్జన్యాలు, అసభ్య దూషణలు చేయకపోవడమే తన అసమర్థతా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతలను అసభ్యకరంగా తిట్టకపోవడమే నేరమా అని నిలదీశారు. బలహీనవర్గాలకు వైసీపీలో గుర్తింపు నేతిబీరకాయలో నెయ్యి చందమేనన్నారు. వైసీపీ పెత్తందారుల పార్టీగా మారిందని, అక్కడ ఉండి తన ఆత్మాభిమానాన్ని చంపుకోలేనని తెగేసి చెప్పారు. మరోవైపు మూడో జాబితాలో టికెట్ నిరాకరించిన చింతలపూడి ఎమ్మెల్యే ఎలిజా పార్టీ తనను మోసం చేసిందని విరుచుకుపడ్డారు. పెత్తందారులకే జగన్ ప్రాధాన్యత ఇస్తున్నారని, తనపై తప్పుడు రిపోర్టులు ఇచ్చారని, తనపై ఇచ్చిన రిపోర్టులను బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు తనదారి తాను చూసుకుంటున్నాడు. శుక్రవారంనాడు తన జన్మదినం సందర్భంగా వేలాది మంది పార్టీ కార్యకర్తలతో మీటింగ్ పెట్టుకున్నాడు. ఎక్కడా జగన్‌రెడ్డి ఫోటో గానీ, వైసీపీ జెండా గానీ పెట్టలేదు. ఈయన త్వరలోనే పార్టీ మారబోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది.

కోడుమూరు నియోజకవర్గంలోనూ వైసీపీలో అసంతృప్తి రేగింది. ఇక్కడ ఇన్‌ఛార్జ్‌గా సతీష్‌ను నియమించడంపై స్థానిక నేతలు భగ్గుమంటున్నారు. మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ అనుచరులు మీటింగ్ పెట్టి మరీ సతీష్‌కు సహకరించేది లేదని తేల్చి చెప్పారు.

## నీకు... నీ సీఎంకో దండం..!

ప్రకాశం జిల్లాలో కీలక నేత అయిన ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి.. సీఎం జగన్‌రెడ్డి అపాయింట్‌మెంట్ కోసం ఎదురు చూసి చూసి విసుగెత్తి అలిగి హైదరాబాద్ వెళ్లిపోయాడు. ఈయన, ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒకే మాట మీద ఉన్నారు. కాగా ఒంగోలు ఎంపీ సీటు మాగుంటను కాదని వేరేవారికి ఇవ్వాలని సీఎం జగన్‌రెడ్డి భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్ వెళ్లి బాలినేనిని కలిశాడు. బాలినేని అంగీకరిస్తే ఒంగోలు ఎంపీ సీటుకు తాను పోటీ చేస్తానని చెప్పాడు. దానికి బాలినేని స్పందిస్తూ 'నీకు..నీ సీఎంకు ఒక దండం..నేను మాగుంటకే సపోర్ట్ చేస్తా' అని ఖరాఖండీగా చెప్పేశారు. బాలినేని, మాగుంట కలిసి పార్టీ మారబోతున్నారని వార్తలు బాగా వినిపిస్తున్నాయి. మరోవైపు మంత్రి జయరామ్ కూడా తనను కర్నూల్ ఎంపీ నియోజకవర్గానికి ఇన్‌ఛార్జ్‌గా పంపించడమై అసంతృప్తితో ఉన్నారు. ఎంపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ లెటర్ జేబులో పెట్టుకొని వచ్చానని, కానీ కార్యకర్తల నిర్ణయమే తన నిర్ణయమని ట్విస్టు ఇచ్చాడు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపు దాకా అభ్యర్థులను మార్చే అవకాశముందంటున్నారు. అప్పటికీ ఆశ తీరకపోతే ఈయనలోనూ అసంతృప్తి చెలరేగే అవకాశముంది. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ల మార్పులు ఇంకా కొనసాగనున్నాయి. ఇంకా జాబితాలను వైసీపీ వెల్లడించే అవకాశముంది. ఇప్పటి వరకు 59 స్థానాల్లో మార్పులు చేర్పులు చేశారు. మొత్తం ఎంపీ,ఎమ్మెల్యేలకు కలిపి వంద స్థానాల్లో మార్పులు ఉంటాయని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వైసీపీలో రేగిన అసంతృప్తి జ్వాలలు మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ అల్లకల్లోలంగా మారే సూచనలు సూచిస్తున్నాయి.

## "రా కదలిరా" బహిరంగ సభను విజయవంతం చెయ్యాలి



**- ఎమ్మెల్యే వేగుళ్ళ పిలుపు**

**మండపేట (చైతన్యరథం):** నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ విస్తృత స్థాయి సమావేశం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన మండపేట పట్టణంలో "రా కదలిరా" బహిరంగ సభను నిర్వహిస్తు న్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రామానికి తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో పాటు పార్టీ ముఖ్య నాయకులు హాజరగుచున్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రతీ వార్డు, ప్రతీ గ్రామం నుండి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో సభకు హాజరు కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం "రా కదలిరా" బహిరంగ సభ నిర్వహ ణపై అందరితో చర్చించారు. ఎలక్షన్ దగ్గరపడుతున్న వేళ పార్టీ అధినాయకుడు మండపేట రావటంతో మండపేట టిడిపి నాయకులు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం చోటుచేసుకుంది. రేపే ఎన్నికలు అన్న చందాన టీడీపీ శ్రేణుల్లో హడావిడి మొదలైంది. అతికొద్ది రోజుల్లోనే చంద్రబాబు రెండవసారి మండపేటకు రావటం విశేషం. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతికి నివాళులర్పించిన సత్యానందరావు



**కొత్తపేట (చైతన్యరథం):** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యోగా గురు ఆకుల శ్రీనివాస్ ఆహ్వానం మేరకు డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లా కొత్తపేట గ్రామంలో ప్రముఖ శిల్పి రాజ్ కుమార్ వడయార్ శిల్పకళా వేదిక నందు ఆయన సహకారంతో స్వామి వివేకా నందుని 161వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి, రాష్ట్ర టీడీపీ ఉపాధ్య క్షులు,నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యా నందరావు స్వామి వివేకానందుని జయంతిని జాతీయ యువజనదినోత్సవంగా జరుపు కుంటారు కనుక ప్రజలందరికీ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకుని అయన బాటలో నడవాలని సత్యానందరావు కోరారు. యువత అదర్శంగా తీసుకోదల్సిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానందని, ప్రపంచ వ్యాప్తంగా యువతకు ఆయనే ఆదర్శమని, యువత తమ శక్తిని ఉపయోగించి విజయాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.

# వెన్నుముక కులాలకు జగన్ రెడ్డి వెన్నుపోటు

**- బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి..**
**- మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య**



**నందిగామ (చైతన్యరథం) :** రాష్ట్రంలో వెన్నుముక కులాలకు జగన్ రెడ్డి వెన్నుపోటు పొడుస్తూ బీసీల వెన్ను విరుస్తున్నాడని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆరోపించారు. నందిగామ పట్టణం కాకాని నగర్ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయం నందు శుక్రవారం నాడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా తెదేపా బీసీ సెల్ నేతలు చిట్టిబాబు,మధు బాబు నందిగామ మండల,పట్టణ తెదేపా బీసీ సెల్ నేతలు,తెదేపా నేతలతో కలిసి జయహో బీసీ కార్యక్రమం మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రూ. 75,760 కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను బీసిల ద్రోహి జగన్ రెడ్డి దారి మళ్లించాడని ఆమె అన్నారు. ఆదరణ లాంటి 30 పైగా బీసీ సంక్షేమ పథకాలు రద్దు చేశారు. రిజర్వేషన్లు 34% నుండి 24% తగ్గించి బీసీలకు 16,800 రాజ్యాంగ బద్ధ పదవులు దూరం చేసిన గుడ్డి ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమన్నారు. వైసీపీ పార్టీ నేతల ధన దాహార్తికి 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను కబ్జా చేస్తున్నారు. అందులో అత్యధిక భాగం బీసీలవే.ఈ నాలుగున్నర ఏళ్లలో 70 వేలకు పైగా బీసీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయలేదని ఆమె తెలియజేశారు.

**తెలుగుదేశం పార్టీ బీసీల పుట్టినిల్లు.**

బీసీలు శ్రమజీవులు చారిత్రాత్మకంగా గాని.. వారసత్వ పరంగా గాని.. ఆర్థిక వనరులు లేక కుల వ్యవస్థ వల్ల అణిచివేయబడిన ప్రజల కోసం పోరాడిన జ్యోతిరావు పూలే స్ఫూర్తితో శ్రమతోనే ప్రగతి సాధ్యమని నమ్మి బీసీల ఎదుగుదలే పార్టీ భావజాలంలో భాగంగా చేసుకుని గత 40 ఏళ్లుగా పనిచేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ. భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా దేశంలోనే మొదటిసారిగా "బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలవాలని నిశ్చయించిన" పార్టీ తెలుగుదేశం పార్టీ.. బీసీ సెల్ నేతలతో కలిసి జయహో బీసీ ప్రచార రథాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉంది.

జయహో బీసీ ప్రచార రథంలో తెదేపా బీసీ సెల్ నేతలు గ్రామ గ్రామాన తిరుగుతూ ఈ నాలుగున్నర ఏళ్ల వైసీపీ పాలనలో బీసీలకు జరిగిన అన్యాయాలను అక్రమాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలి. జగన్ పనైపోయింది. ప్రజాక్షేత్రంలో జగన్ కి స్థానం లేదు..రానున్న ఎన్నికలలో వైసీపీ పార్టీని బంగాళాఖాతంలో కలపడానికి రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు.

# దివ్యాంగులను నిర్లక్ష్యం చేసిన వైస్సార్సీపీ ప్రభుత్వం

**- మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు**



**రాజోలు (చైతన్యరథం):** గత అయిదు సంవత్సరాలుగా దివ్యాంగులను వైస్సార్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మల్కిపురం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద దివ్యంగుల సంఘ అధ్యక్షులు బొమ్మిడి నర్సింహస్వామి ఆధ్వర్యంలో చేసిన నిరసన కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త గుండుబోగుల పెద్ద కాపు పాల్గొని దివ్యంగులకు మద్దత్తు తెలియజేసారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ గత అయిదు సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మూడు వేల రూపాయల దివ్యంగుల ఫెంక్షన్ ను మాత్రమే కొనసాగిస్తున్నారు తప్ప, వైస్సార్సీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెంచలేదు అన్నారు. దివ్యాంగులకు గత టీడీపీ ప్రభుత్వంలో మూడు చక్రాల రిక్షాలు, మోటర్ సైకిళ్ళు, లక్క అవయవాలు ఇచ్చి వారిలో మానసిక స్థైర్యాన్ని పెంచితే ఈ ప్రభుత్వం కనీసం ఒక్క రిక్షాను గాని మోటర్ సైకిల్ ను గాని ఇవ్వలేదని గొల్లపల్లి అన్నారు. దివ్యాంగులు డిమాండ్ చేస్తున్న న్యాయమైన పదమూడు డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీమంత్రి గొల్లపల్లి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొంతు రాజేశ్వరావు, కేతా శ్రీనివాస్, యెను ముల వెంకటపతి రాజా, అడబాల యుగంధర్, బొక్కా గోవింద్, పిండి సత్యనారాయణ, చాగంటి స్వామి, రంగరాజు, దివ్యంగుల ప్రతినిధులు వైస్ ప్రెసిడెంట్ ఆకులు బేబీ, సలాది మూర్తి, పితాని యేసు బాబు, నల్లి సుధాకర్, చిట్టిబాబు, రమేష్, తాతారావు, కోప్పడి నాగరాజు, కట్ట త్రినాద్ ఉన్నారు.

# బీసీలకు రాజ్యాధికారం ఇచ్చింది తెలుగుదేశం పార్టీయే !

**- బీసీల సదస్సులో మాట్లాడిన టీడీపీ నాయకులు**




**జగ్గయ్యపేట (చైతన్యరథం):** సంక్షేమ పథకాల అమలుకి గానీ, బిసిలకు రాజ్యాధికారం ఇచ్చింది తెలుగుదేశం పార్టీయేనని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పేర్కొన్నారు. నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలం పెనుగంచిప్రోలు గ్రామంలో తంబరేణి గార్డెన్స్ నందు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో, మాజీ జెడ్పిటీసీ, బీసీ నాయకులు గజ్జి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన మండల బీసీ సదస్సులో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ గురుమూర్తి పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ..**సంక్షేమ పథకాల అమలుకి గానీ, బిసిలకు రాజ్యాధికారం ఇచ్చింది తెలుగుదేశం పార్టీయే. తెలుగుదేశం పార్టీ అంటే బలహీన వర్గాలు, బలహీన వర్గాలంటే తెలుగుదేశం పార్టీ.ఆవిధంగా 40 సంవత్సరాల నుండి ఒక అనుబంధం పెనవేసుకున్న పరిస్థితి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుసు. బిసిలకు అగ్రతాంబూలం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా ఆనాడు అన్న యన్టీఆర్ కేబినెట్‌లో మొట్టమొదటిసారిగా బీసీలకు అగ్రతాంబూలం ఇవ్వడం జరిగింది.స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించి బిసి లకు స్థానిక సంస్థలలో ప్రాతినిధ్యం కల్పించింది తెలుగుదేశం పార్టీ. ఆనాడు నందమూరి తారకరామారావు ఆ తర్వాత చంద్రబాబు బిసిలను సామాజికపరంగా ఆర్థికంగా ప్రాధాన్యత నిచ్చి వారిని పైకి తీసుకురావడం జరిగింది. 2019 లో జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత బిసిలు పూర్తిగా అణగదొక్కబడుతున్నారు. పేరుకి 56 కార్పొరేషన్లు అన్నారు కానీ ఎక్కడా వాటి ఛైర్మన్లకు అధికారాలు కాదు కదా కనీసం కూర్చోడానికి ఆఫీసులో కుర్చీ కూడా లేని పరిస్థితి.ఈ పరిస్థితులలో బిసిలకు రక్షణ కల్పించాలి ఎందుకంటే ఈ నాలుగేళ్ళ పాలనలో బిసిలపై దాడులు, హత్యలు, వేధింపులు దారుణంగా జరిగాయి. ఆదాడుల నుండి వేధింపుల నుండి బిసిలకు రక్షణ కల్పించాలి. మరలా వారు సామాజికంగా ఆర్థికంగా వారు ఎదిగే చర్యలు తీసుకోవాలి. బిసిలకు 34% ఉన్న రిజర్వేషన్ ని 24% నికి తీసుకురావడం వల్ల 16 వేల మంది బిసిలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం పోయింది. ఇటువంటి పరిస్థితులలో ఇవన్నీ సరిచేసి బిసిలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతో మినీ మేనిఫెస్టోలో బిసిలకు రక్షణ కోసం ప్రత్యేక చట్టం అనే అంశాన్ని పొందుపరచడం జరిగింది. అందులో భాగంగా జయహో బీసీ అనే కార్యక్రమం చేపట్టి సభ్యుల అభిప్రాయాలు సేకరించి దాన్ని బట్టి బిసిల కోసం ఏ విధమైన కార్యక్రమాలు చేయాలి అనేది ఆలోచించి రేపు మేనిఫెస్టోలో పొందుపరచడం జరుగుతుంది. అందుకోసం నాలుగు రోజుల పాటు నాలుగు మండలాలలో జయహో బిసి పేరిట పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు.

**రాష్ట్ర బీసీ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ గురుమూర్తి మాట్లాడుతూ..**

స్వతంత్ర భారతదేశంలో వచ్చాక రాజకీయంగా బీసీలను వాడుకున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించాక అన్న నందమూరి తారకరామారావు ఆర్థికంగా, రాజకీయంగా బీసీలకు రాజ్యాధికారం ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అని అన్నారు.

అమర్నాథ్ గౌడ్ అనే బాలుడు పై పెట్రోలు పోసి కాల్చేసారాన్నారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వైఎస్ఆర్ పార్టీ వారు బీసీలపై దాడులకు తెగబడుతున్నారన్నారు. టీటీడీ పదవిని బాబు బీసీలకు ఇస్తే జగన్ సొంత సామాజిక వర్గానికే కట్టబెట్టారన్నారు.

2024లో రానున్న ఎన్నికలలో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా, జగ్గయ్యపేట నియోజకవర్గంలో శ్రీరాం రాజగోపాల్ తాతయ్యని ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించు కునే బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు పేరేపి ఈశ్వర్, రాష్ట్ర నకరాల సాధికార కమిటీ కన్వీనర్ మరిపళ్ళ తిరుమలేష్, రాష్ట్ర బీసీ విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ శేషగిరిరావు (చిన్న),ఉమ్మడి కృష్ణాజిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నిమ్మనపూడి విజయ్ కుమార్, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి గద్దం హుస్సేన్, నియోజకవర్గ బీసీసీల అధ్యక్షులు ఆవుల రామారావు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కన్నబోయిన రామలక్ష్మి, బీసీ సాధికార సంఘం కార్యదర్శి కందిమల్ల హనుమంతరావు మరియు పెనుగంచిప్రోలు మండల బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేశినేనినాని తన స్థాయికి మించిన వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి

- నాని లాంటి ఆయారామ్... గయారామ్‌లకు టీడీపీ భయపడదు
- అవినీతిపరుడైన జగన్ పంచన చేరిన నాని... చిలకపలుకులు పలకడమా?
- చంద్రబాబు, లోకేష్‌లపై కేశినేని నాని చేసిన వ్యాఖ్యలను ఖండించిన గన్నే ప్రసాద్, ఎం.ఎస్ బేగ్



విజయవాడ (చైతన్యరథం): కేశినేని నాని తన స్థాయికి మించిన వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, చంద్రబాబు, లోకేష్‌లపై చేసిన వ్యాఖ్యాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నే ప్రసాద్, ఎం.ఎస్ బేగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... దేశంలోని అత్యంత అవినీతిపరుడు జగన్‌రెడ్డి అంటూ ఇన్నాళ్లు తిట్టిన తిట్టు తిండకుండా తిట్టిన కేశినేని నాని... ఈరోజు జగన్ పంచన చేరడంతో చిలకపలుకులు పలుకుతున్నారని అన్నారు. 2014 ఎన్నికల ముందు జిల్లాలో ఉన్న నాటి సీనియర్ నాయకులను కాదని వస్తున్న మీకోసం పాదయాత్రకు అనుసంధానకర్తగా నిన్ను నియమించడం చంద్రబాబు చేసిన తప్పా? అని ప్రశ్నించారు. 2019లో గద్దెను కాదని నీకు సీటు ఇచ్చి గెలిపించిన చంద్రబాబుని, లోకేష్, నమ్ముకున్న కార్యకర్తల్ని మోసం చేసిన ఘనత నీది కాదా? అని ప్రశ్నించారు. "నీ అవసరం కోసం ఒంటెద్దు పోకడలతో పార్టీని వీడి, కనీసం ఎవరికి చెప్పకుండా మేము చెప్పినా వినకుండా... ఈ రోజు పార్టీ మారి అందరినీ అబాసుపాలు చేశావు. అంతిమంగా వ్యవస్థ ముఖ్యం... ఏ ఒక్కరితోనూ ఏదీ జరిగిపోదు. అదిష్టాన నిర్ణయాన్ని అందరు గౌరవించాలి. పల్నాడు జిల్లాలో మెడపై కత్తిపెట్టినా కూడా జైటీడీపీ... జై చంద్రన్న అంటూ నినాదాలు చేసిన గొప్ప కార్యకర్తలు ఉన్న పార్టీ టీడీపీ. పార్టీలో నేను చెప్పిందే జరగాలనుకోవడం... రాజకీయాల్లో ఎప్పటికీ నడవదు. రాబోయే రోజుల్లో జిల్లాలో 60 శాతం టీడీపీ ఖాళీ అవుతుందని నాని చెప్పడం హాస్యాస్పదం. కనీసం ఆయనతో ఆరుగురి కూడా వైసీపీలోకి తీసుకువెళ్లలేకపోయారు. తన రాజకీయ అవసరాల కోసం పీవీపీ, కోనేరు లాంటి రాజకీయనాయకుల్ని దోపిడీదారులుగా, అవినీతి పరులుగా ముద్ర వేసి.. చివరకు నువ్వే ఆ పార్టీలోకి వెళ్లనంత మాత్రాన నిజాయితీపరుడువి కాలేవు. పులివెందుల పాలేరుతో కలవడం నీ అవివేకానికి నిదర్శనం. అహంకారానికి మారుపేరైన జగన్ దగ్గర నానికి కనీసం 30 రోజులు కూడా నిలబడలేరు. కృష్ణా జిల్లాలో టీడీపీని ఖాళీ చేస్తానని కేశినేని నాని చెప్పడం విడ్డూరంగా ఉంది. నీలాంటి ఆయారామ్ గాయరామ్‌లు వచ్చినా టీడీపీకి వచ్చిన నష్టమేమి లేదు." అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నే ప్రసాద్ వెల్లడించారు.

**అవినీతిపరుడైన జగన్ పంచన చేరిన నాని... చిలకపలుకులు పలకడమా? : ఎం.ఎస్ బేగ్**

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని వినాశనంతో మొదలుపెట్టి అభివృద్ధికి దూరంగా అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ గా ముద్ర పడిన జగన్ పంచన చేరిన కేశినేని నాని నేడు చిలక పలుకులు పలకడం విడ్డూరంగా ఉందని టీడీపీ నేత ఎం.ఎస్ బేగ్ అన్నారు. చంద్రబాబు, లోకేష్ లపై ఆయన చేసిన వ్యాఖ్యాలను బేగ్ ఖండించారు. తెలుగు దేశం పార్టీ పిలుపు మేరకు చేపట్టే ఏ కార్యక్రమంలో కూడా కేశినేని నాని స్వచ్ఛందంగా పాల్గొన్న దాఖాలాలు లేవన్నారు. అహంకాంతో నాని మాట్లాడిన మాటలను ఏ ఒక్కరూ హర్షించరని అన్నారు. పార్టీతో సఖ్యతతో ఉండాలని తాము అనేక సార్లు నానికి చెప్పడం జరిగిందని, అయినా తన పద్ధతి మార్చుకోలేదన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగిన సత్తా ఒక్క టీడీపీకి మాత్రమే ఉందన్నారు. కేశినేని నాని టీడీపీపై విమర్శలు చేసే సమయంలో నోరు అదుపులో ఉంచుకోవాలన్నారు. ఆయన చేసిన విమర్శకు ధీటుగా ఎదుర్కొని జవాబు ఇవ్వడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని బేగ్ వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్‌లు ఆలుగండ్ల సుబ్బారెడ్డి, యేదుపాటి రామయ్య, బెవర సాయి సుధాకర్, మహిళ విభాగ అధ్యక్షురాలు సుఖాసి సరిత, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రామారావు, బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్, మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇమ్రాన్, డివిజన్ అధ్యక్షులు ఆళ్ల మోహన్ రావు, శివ శర్మ, భోగవల్లి నాగబాబు, షేక్ సుభాని, సురభి బాలు, సందక సురేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు టీడీపీ, జనసేన సంకీర్ణ ప్రభుత్వంతోనే సాధ్యం!

- సోమరాయణం పేటలో ఉప సర్పంచ్ ఇద్దరు వార్డు సభ్యులు
- వైసీపీ నుండి 119 మంది టీడీపీలో చేరిక



జగ్గంపేట (చైతన్యరథం) :ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు టీడీపీ, జనసేన సంకీర్ణ ప్రభుత్వంతోనే సాధ్యమని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. కిర్లంపూడి మండలం సోమరాయణం పేట గ్రామంలో కిర్లంపూడి మండలం బీసీ నాయకులు పెనగంటి బాబ్జి, అధ్వర్యంలో ఉప సర్పంచ్ కనిశెట్టి వీరబాబు, వార్డు సభ్యులు బొడ్డేటి రమణ, రాపేటి హరి కృష్ణ, కాళ్ల సత్య లోకేష్ రావు, రాపేటి సుబ్బారావు, మళ్ళ హరికృష్ణ, రాపేటి హరి కృష్ణ, కాళ్ల కామరాజు, కొండపల్లి అప్పన్న దొర, తదితరులు 119 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు వీరికి నెహ్రూ పార్టీ కండువాలతో పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ.. టీడీపీ మీద, నామీద అభిమానంతో వందలాది మంది టీడీపీలో చేరడం విజినరీ నాయకుడు చంద్రబాబు, పోరాట యోధులు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం రాబోతుందని అన్నారు. మీ అందరి ఆశీస్సులతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన తర్వాత మీ కోరిక ప్రకారం నాలుగైదు నెలలలోనే ఒక కమ్యూనిటీ భవన నిర్మించేస్తారని అదేవిధంగా గ్రామ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని జ్యోతుల నెహ్రూ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పారం శెట్టి మురళీకృష్ణ, నీలం శ్రీను, అనుకుల శ్రీకాంత్, పిలా మహేష రావు, బుద్దా రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతుల ఉసురు తీస్తోన్న జగన్ రెడ్డి ప్రభుత్వం

- మండిపడ్డ మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం కౌలు రైతుల ఉసురు తీస్తోందని ధ్వజమెత్తారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా కేవలం 75 వేల మంది కౌలు రైతులకే బ్యాంకులు రుణాలు అందించాయని చెప్పడానికి ఆర్థికమంత్రి బుగ్గనకు కనీసం సిగ్గుందా అని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉండగా, ముఖ్యమంత్రి అయ్యాక కూడా రాష్ట్రంలో 15 లక్షల మందికి పైగా కౌలు రైతులు ఉన్నారని జగన్మోహన్ రెడ్డే స్వయంగా అన్నమాట, వారందరికి రైతుభరోసా అందిస్తామని ఇచ్చిన హామీ ఏమైపోయాయని ప్రత్తిపాటి నిలదీశారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

సీసీఆర్సీ కార్డుల విధానం అని తీసుకొని వచ్చి జగన్ ప్రభుత్వం ఇప్పటివరకు 3లక్షలమందినే గుర్తించడం దారుణం అనుకుంటే వారిలో కేవలం 75 వేలమందికే బ్యాంకు రుణాలు లభించడం దయనీయమని ప్రత్తిపాటి అన్నారు. ఇటీవల రాష్ట్రాన్ని ముంచేసిన మిగ్‌జామ్ తుపానులో అత్యధికంగా నష్టపోయింది కౌలు రైతులే అయినా, వారికి పైసా సాయం చేయని దుర్మార్గపు ప్రభుత్వం వైకాపాది అని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం, రైతులపై జగన్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఎంతో ఇంతకు మించిన ఉదాహరణ ఏం కావాలన్నారు ప్రత్తిపాటి. జగన్ చెప్పే సంక్షేమం అంతా ప్రకటనల్లోనే అనడానికి ఇదే నిదర్శనమన్నారు. కనీసం నిత్యావసరాల ధరలు కూడా నియంత్రించలేని ఇలాంటి అసమర్థ ప్రభుత్వాన్ని ఇంత వరకు చూడలేదని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు.

## తెనాలిలో జయహో బీసీ కార్యక్రమం : ఆలపాటి



తెనాలి (చైతన్యరథం): మాజీమంత్రి తెనాలి నియోజకవర్గం ఇంచార్జి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలి నియోజకవర్గం బీసీ విభాగం అధ్యక్షులు గిరి గణేష్ అధ్యక్షతన జరిగింది. గుంటూరు జిల్లా టీడీపీ బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్, రాష్ట్ర బీసీ విభాగం ప్రధానకార్యదర్శి మల్లెల ఈశ్వరరావు ,రాష్ట్ర బీసీ విభాగం అధికారప్రతినిధి ఉప్పుటూరి పేరయ్య ,జిల్లా టీడీపీ అధికారప్రతినిధి జొన్నాదుల మహేష్,తెనాలి నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు పరుచూరు రమ్య ,రాష్ట్ర బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి తుమ్మేటి మురళి,రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి ఇనకొల్లు భగత్,రాష్ట్ర కృష్ణబలిజ సాధికార కన్వీనర్ కావేటి వేణుగోపాల్, రాష్ట్ర రజక సాధికార మెంబెర్ మునిపల్లి దుర్గాప్రసాద్ ,జిల్లా బీసీ విభాగం ప్రధానకార్యదర్శి మాదల చినకొండలరావు, జిల్లా బీసీ విభాగం ఉపాధ్యక్షులు నల్లిబోయిన నాగేశ్వరరావు ,జిల్లా బీసీ విభాగం కార్యనిర్వాహకకార్యదర్శి వంగర ఏడుకొండలు, తెనాలి పట్టణ బీసీ విభాగం అధ్యక్షులు ఫణిదపు దుర్గ,జనసేన నాయకులు తోట శ్రీకాంత్,తాడిబోయిన చంద్ర, అన్నీ బీసీ కులాల నాయకులు టీడీపీ జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా ఏపీ ల్యాండ్ టైట్లింగ్ చట్టం

- వెంటనే రద్దు చేయాలని గుంటూరు నగర పార్టీ అధ్యక్షుడు దేగల ప్రభాకర్ డిమాండ్



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన ఏపీ ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని తెలుగుదేశంపార్టీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ డిమాండ్ చేశారు. జిల్లా కోర్టు వద్ద న్యాయవాదులు చేస్తున్న నిరసన కార్యక్రమంలో ప్రభాకర్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం హడావుడిగా ప్రవేశపెట్టిన ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలన్నారు. ఈ యాక్టు రద్దు చేసేవరకు ప్రజా పక్షాన పోరాటాలు చేస్తామన్నారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టం వలన ప్రజలకు జరిగే నష్టాల్ని వివరిస్తామన్నారు. ఈ యాక్టు వలన ప్రజలకు ఆస్తులకు రక్షణ ఉండదన్నారు. భూమి ఉన్న రైతులకు టైటిల్, మొత్తం భూ హక్కులు తహశీల్దార్ కార్యాలయంలో మాత్రమే నిర్ధారించడం, భూ వివాదాలు తలెత్తితే దానిలో రెవెన్యూ అధికారులకే అప్పిలేట్ అథారిటీ ఇస్తూ ట్రిబ్యూనల్ ఏర్పాటుచేసుకునే అవకాశం ఇవ్వడం, సివిల్ కోర్టుకు పరిధి లేకుండా చేయడం అత్యంత దారుణమన్నారు. ప్రజా, రైతు వ్యతిరేక చట్టాన్ని రద్దు చేయాలని దేగల ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# జగన్ ను నమ్ముకుంటే అడుక్కు తినడం ఖాయం

- తన చేతగానీతనంతో అంధకారంలోకి యువత భవిష్యత్తు
- వివేకానంద జయంతి సందర్భంగా గుంటూరులో తెలుగుయువత వినూత్న నిరసన

**గుంటూరు (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతగానీతనంతో యువత భవిష్యత్తును సర్వనాశనం చేశారని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు అధికారంలోకి రావడం కోసం అలివికానీ హామీలు ఇచ్చిన జగన్... నేటి యువతను ఫిష్ మార్కెట్లు, చికెన్ షాపులు, మటన్ షాపులకు పరిమితం చేశారని ధ్వజమెత్తారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వినూత్న రీతిలో అందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు జగన్ ఇచ్చిన హామీలైన 2.36 లక్షల ఉద్యోగాలు భర్తీ , ప్రతిఏటా జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్సి, ప్రత్యేక హెూదాలతో పాటు మద్యపాన నిషేధం, పోలవరం పూర్తి, సీపీఎస్ రద్దు మొదలగు హామీలను గ్యాస్ బెలూన్లపై రాసి గాలిలోకి వదిలారు. జగన్ హామీలు నీటి బుడగలే అంటూ జగన్ హామీలు గాలికి 2024లో జగన్ ఇంటికి అంటూ నినాదాలు చేశారు. అనంతరం నగరంలోని స్వామీ వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగన్ పాలనలో ఆంధ్ర ఫినిష్ అయిందని, ఆడుదాం ఆంధ్రతో మరోసారి యువతను జగన్ మోసం చేస్తున్నారని జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ... అధికారంలోకి రావటానికి అమలుకాని దొంగ హామీలు ఇచ్చి ఐదేళ్లు గడుస్తున్న ఇచ్చిన హామీలైన 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, పరిశ్రమల స్థాపన పెట్టుబడులు, ఉద్యోగాల విప్లవం, పరిశ్రమల్లో 75 శాతం స్థానిక యువతకు ఉద్యోగాలు, ప్రభుత్వ పనుల్లో యువతకు భాగస్వామ్యం, ప్రత్యేక హెూదా, మద్యపాన నిషేధం, పోలవరం పూర్తి,



సిపిఎస్ రద్దు వంటి హామీలు అన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చుదిద్దుతామని ఆర్భాటాలకుపోయి ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్ర కాస్త... ఫినిష్ ఆంధ్ర అయిందని... తాజాగా ప్రచార ఆర్భాటం కోసం ఆడుదాం ఆంధ్ర అంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారని అన్నారు. జగన్‌ని నమ్మితే చివరకు అడుక్కుతిందాం ఆంధ్ర అవ్వటం ఖాయమని సాయికృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి అళ్ళ హరి మాట్లాడుతూ...** జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల వారిని మోసం చేసిన విధంగానే నిరుద్యోగులను కూడా వంచించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఐదు జనవరి 1వ తేదిలు వచ్చి వెళ్లాయని, కానీ ఇంత వరకు జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదన్నారు. రాష్ట్ర యువ శక్తిని, మేధస్సును వాలంటీర్ వ్యవస్థ దగ్గరే నిర్వీర్యం చేశాడని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో నిరుద్యోగులు ఇచ్చే చారిత్రక తీర్పుకి జగన్ రెడ్డి సిద్ధంగా ఉండాలన్నారు.

**రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ...** జగన్మోహన్ రెడ్డి ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నిరుద్యోగ బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ యువతని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాలు ఇవ్వకపోగా వారి జీవితాలను మద్యంలో ముంచేసి రాష్ట్ర భవిష్యత్తుని నాశనం చేస్తున్నాడు అని అన్నారు. ఆడుదాం ఆంధ్ర బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించబడిన అంబటి రాయుడు బాయ్ బాయ్ జగన్... అంటూ భయంతో పారిపోయారని, కాబట్టి ఆంధ్ర రాష్ట్రంలోని నిరుద్యోగులు రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి వీడ్కోలు పలకడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

**తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల విజయ్ కిరణ్ మాట్లాడుతూ...** జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారని 2021 లో దేశవ్యాప్తంగా 7.50 లక్షల కిలోల గంజాయి పట్టుబడితే అందులో రెండు లక్షల కిలోలు ఒక్క మన రాష్ట్రం నుండే దొరకడం, దేశంలో సుమారు 50% గంజాయి సరఫరా ఏపీ, ఒడిశాల నుంచి జరగడం నిజం కాదా అని ప్రశ్నించారు. యువతకు ఉద్యోగ కల్పన చేయలేని ఈ అసమర్థ ప్రభుత్వం వల్ల భవిష్యత్తుపై నిరాశకు లోనైనా యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు.

## మంగళగిరిలో చేనేత మహిళలకు ఏడో విడత నూలువడికే రాట్నాల పంపిణీ

- నారా లోకేష్ ఆర్థిక సహకారంతో ఆధునాతన రాట్నాలు అందజేత
- చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా 109 మంది చేనేత మహిళ లబ్ధిదారులకు నూలువడికే రాట్నాలు
- స్థానిక నాయకులతో రాట్నాలు పంపిణీ చేయించిన నారా లోకేష్



**మంగళగిరి (చైతన్యరథం):** చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా ఏడో విడతలో మంగళగిరి రూరల్ మండలంలోని ఆత్మకూరు, నవులూరు గ్రామాలు, మంగళగిరి పట్టణంలోని టిడ్కో పాతమంగళగిరి, 5, 6, 8, 9, 17, 19, 20, 24, 26, వార్డులకు చెందిన 109 మంది చేనేత మహిళలకు శుక్రవారం మంగళగిరి పట్టణంలోని ఇందిరానగర్‌లో చేనేత కమిటీ నాయకులైన నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు ఆధ్వర్యంలో రాట్నాలు పంపిణీ చేశారు. తమకు రాట్నాలు అందించాలని చేనేత మహిళలు నారా లోకేష్‌కు ఆర్జీ రూపంలో కోరగా వెంటనే స్పందించిన నారా లోకేష్ స్థానిక నాయకుల ద్వారా రాట్నాలు పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా రాట్నాలు అందుకున్న మహిళలు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'చేనేతకు చేయూత' పేరుతో నిరుపేద చేనేత మహిళ లబ్ధిదారులకు నూలువడికే రాట్నాల పంపిణీ చేస్తూ వారి భవితకు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆధునాతన రాట్నాలను అందించడంతో చేనేత కార్మికులకు శ్రమ సగానికి తగ్గటంతో పాటు రెట్టింపు ఆదాయం పొందే అవకాశం కలుగుతుందన్నారు. నారా లోకేష్ కులమతాలకు అతీతంగా 27 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నారా లోకేష్ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకున్నారని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వస్తూనే నియోజకవర్గంలోని పేదలందరికీ 20 వేల ఇళ్లు, అసైన్డ్ మరియు ఇతర ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను రెగ్యులరైజ్ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన కారణంగా చేనేతరంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక 60మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. జగన్ బటన్ నొక్కి చేనేతలకు కోట్లాది రూపాయలు ఇస్తున్నట్లు చెప్పుకుంటున్నారు తప్ప చేనేతలకు చేసింది ఏమి లేదని ఆరోపించారు. టీడీపీ హయాంలో నేతన్నల సంక్షేమం కోసం నూలు, రంగులపై సబ్సిడీ, చేనేత సహాయ నిధి, చేనేత పొదుపు నిధి, రంగులు, మరమగ్గాలకు టీడీపీ భారీగా సాయం అందించిందన్నారు. వచ్చే ఎన్నికలలో నారా లోకేష్ ను లక్ష ఓట్ల మేజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.

## నారా లోకేష్ క్రీడాప్రాంగణంలో సత్తా చాటుతున్న క్రీడాకారులు



- నాలుగో రోజు 10 జట్ల మధ్య 5 మ్యాచ్‌లు

**మంగళగిరి (చైతన్యరథం):** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ -2 పోటీల్లో క్రీడాకారులు తమ సత్తా చాటుతున్నారు. నాలుగో రోజైన శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 10 జట్ల మధ్య 5 మ్యాచ్‌లు జరిగాయి. చినకాకాని నారా లోకేష్ వర్సెస్ నో మాన్స్ లాండ్ మధ్య జరిగిన మ్యాచ్‌లో నో మాన్స్ లాండ్ జట్టు విజయం సాధించింది. గోల్డెన్ ఈగల్స్ వర్సెస్ సీతానగరం లెవెన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో సీతానగరం లెవెన్ జట్టు గెలిచింది. ఈగల్స్ డెన్ వర్సెస్ ఫ్యాక్టరీ సీసీ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఫ్యాక్టరీ సీసీ జట్టు, ఏ.ఆర్.కె బుల్స్ (కృష్ణాయ పాలెం) వర్సెస్ ఎమ్మెస్సీ (తాడేపల్లి టౌన్ ) మధ్య జరిగిన మ్యాచ్‌లో ఏ. ఆర్.కె బుల్స్ జట్టు, హేమంత్ లెవెన్ వర్సెస్ ఫ్రెండ్స్ లెవెన్ (దుగ్గిరాల) మధ్య జరిగిన మ్యాచ్‌లో ఫ్రెండ్స్ లెవెన్ జట్లు విజయం సాధించాయి. ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఐవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.రెండు వేల నగదు బహుమతి, ట్రోఫీ, క్రీడాకారులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు.

## అండగా ఉండి గెలిపిస్తే.. అణగదొక్కిన జగన్‌రెడ్డి

- మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు

**అమలాపురం (చైతన్యరథం):** జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీసీలను సైతం అణగతొక్కిన పార్టీ వైసీపీ పార్టీ అని అధికంగా బీసీ కులమైన శెట్టిబలిజలు 2019 ఎన్నికలలో జగన్ కు అండగా నిలబడి గెలిపిస్తే వారిని అణగదొక్కాడని మాజీ శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు అన్నారు. నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం ఎన్. కొత్తపల్లి గ్రామంలో మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుత్తుల శ్రీనివాస్ అధ్యక్షతన జయహెూ బీసీ సమావేశం జరిగినది.ఈ సమావేశంలో అమలాపురం టీడీపీ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీసీలను సైతం అణగతొక్కిన పార్టీ వైసీపీ పార్టీ అని అధికంగా బీసీ కులమైన శెట్టిబలిజలు 2019 ఎన్నికలలో జగన్ కు అండగా నిలబడి గెలిపిస్తే వారికి అండగా వుండటం అటుంచితే వారిపైనే దాడులు చేసిన ఘటనలు అనేకమని అన్నారు.

కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పి ఛైర్మెన్ పదవులు ఇచ్చి కనీసం కుర్చోవడానికి కుర్చీ కూడా ఏర్పాటు చేయలేదని తెలిపారు. గత ప్రభుత్వంలో బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు, యువత ఉపాధికి తోడ్పాటు అందిస్తే జగన్ ప్రభుత్వం మాత్రం కార్పొరేషన్లో నిధులు కూడా లేకుండా చేశారని తెలుగుదేశం, జనసేన పార్టీలు అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ చట్టం తీసుకొస్తామని తెలుగుదేశం పార్టీ తరుపున హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోస్టేట్ పార్టీ అబ్జర్వర్ ముదునూరి మురళి కృష్ణంరాజు,మండల పార్టీ అధ్యక్షులు ఆరిగెల నానాజీ,రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మినారాయణ,లంకే భీమరాజు,దెందుకూరి



పెద్దిరాజు,మల్లాడి వెంకటరమణ,కడలి వెంకటేశ్వరరావు, గుత్తుల నాగేశ్వరరావు,చిక్కం జంగమ్మయ్య, నల్లా వెంకటేశ్వరరావు,యరగర్త వెంకటేశ్వరరావు, లంకే శ్రీను, రాజులపూడి భీముడు, పెయ్యిల దుర్గారావు,గుత్తుల వెంకటేశ్వరరావు, కొంకి నాగేశ్వరరావు, కొంకి రాజారావు ధోనిపాటి అశోక్, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు తెలుగుదేశం పార్టీ ఒక విశ్వవిద్యాలయం లాంటిది

## - నియోజకవర్గ ఇంచార్జి బీకే పార్థసారథి

**పెనుకొండ (చైతన్యరథం):** బీసీలకు తెలుగుదేశం పార్టీ ఒక విశ్వవిద్యాలయం లాంటిది నియోజకవర్గ ఇన్చార్జి బీకే పార్థసారథి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జి బీకే పార్థసారథి ఆధ్వర్యంలో పెనుకొండ నియోజక వర్గం, రొద్దం మండల చెక్ పోస్ట్ రైస్ మిల్ వద్ద జయహో బీసీ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పార్థసారథి మాట్లాడుతూ.. బీసీలకు తెలుగుదేశం పార్టీ ఒక విశ్వవిద్యాలయం లాంటిది నియోజకవర్గ ఇన్చార్జి బీకే పార్థసారథి పేర్కొన్నారు. బిసిలను ఎంఎల్ఏలు గానూ, ఎం.పీలుగానూ తయారు చేసిన ఫ్యాక్టరీగా టిడిపి అన్నారు. ఉన్నత స్థాయిలో ఉండే ప్రతి వందమందిలో 50 మంది బిసిలే ఉన్నారని తెలిపారు. పన్నుల రూపంలో జగన్ బలహీన వర్గాల రక్తం తాగుతురని, జగన్ కంపెనీలే లబ్ధిపొందాయని1 ఆరోపించారు. బుద్ధి, జ్ఞానం లేకుండా విద్యుత్ చార్జీలు పెంచారని, ఇక జగన్ పనైపోయిందని...మరలా గెలిచే అవకాశం లేదని స్పష్టం చేశారు. జనాభాలో 50 శాతం ఉన్న బిసిలకు రాజకీయ ప్రాధాన్యత, ఆర్థిక వెసులుబాటు కల్పించి న్యాయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్, చంద్రబాబు మాత్రమేనని తెలిపారు. స్థానిక సంస్థల్లో 20శాతం రిజర్వేషన్లు ఎన్టీఆర్ ప్రవేశపెడితే చంద్రబాబు 34 శాతానికి పెంచారని, వైసీపీ ప్రభుత్వం 24శాతానికి తగ్గించి అన్యాయం చేసిందని మండిపడ్డారు. బీసీలు టీడీపీ వెంట ఉన్నారనే అక్కసుతో వారిపై జగన్ దండయాత్ర చేస్తున్నారని, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అండగా నిలుస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకి తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. జగన్ రెడ్డి బీసీ పదవులను వాడుకొని



తాడేపల్లి ప్యాలెస్ ను వేదికగా చేసుకొని బీసీలపైనే దాడులకు పాల్పడుతూ చిత్రహింసలకు గురి చేస్తున్నారని అన్నారు . మనమందరం సమిష్టిగా కృషి చేసి వైసీపీ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసేందుకు సిద్ధంగా ఉండాలంటూ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో దౌర్జన్యాలు అక్రమాలు అవినీతి ఎక్కువైపోతున్న తరుణంలో ప్రతి ఒక్కరు ఎక్కడ చూసినా వైసిపి పార్టీపై విమర్శలు గుప్పిస్తున్నారు అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు నాయుడు పాలన కోరుకుంటున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి , జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కురుబ, వక్కలిగా, కుమ్మర, సాధికారిక కన్వీనర్లు గంగలకుంట రమణ, పాండురంగప్ప, పోతులయ్య, జనసేన పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ కుమార్,శ్రీనివాసమూర్తి, గోవిందప్ప, కన్వీనర్లు, నరహరి,సిద్దయ్య, లక్ష్మి రెడ్డి, చిన్నప్పయ్య, రొద్దం నరసింహులు,సర్పంచులు, బీదనపల్లి మంజు, నాగరాజు, మహాలక్ష్మి, జనార్దన్, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువతను చికెన్, మటన్, ఫిష్ మార్కెట్లకు పరిమితం చేసిన ఘనుడు జగన్



- జాబ్‌లెస్ క్యాలెండర్‌గా... జాబ్ క్యాలెండర్
- డ్రగ్స్, గంజాయి, మద్యం ఫుల్... ఉపాధి, ఉద్యోగాల కల్పన నిల్
- ఫిజీ, పీహెచ్‌డీలు చేసిన యువత వైన్ షాపులకు పరిమితం
- దుర్భరస్థితిలో రాష్ట్రంలోని యువత... స్వామీ వివేకానందకు తెలుగుయువత వినతి

**తిరుపతి (చైతన్యరథం):** రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు కల్పించకుండా సీఎం జగన్ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని తిరుపతిలో తెలుగుయువత నాయకులు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా తిరుపతిలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వ హించారు. స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని తెలుగుయువత ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి నివాళు లర్పించారు. అనంతరం చేపలు, మటన్, చికెన్ విక్రయిస్తూ వినూత్నంగా నిరసన చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలోని ఉన్నత చదువులు చదువుకున్న యువతకు ఉద్యోగులు కల్పించకుండా మద్యం, చికెన్, మటన్, చేపలు విక్రయించే ఉద్యోగాలు కల్పించారని విమర్శించారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు మాట్లాడుతూ... వివేకానంద జయంతి సందర్భంగా దేశమంతా యువజన ఉత్సవాలు చేసుకుంటే రాష్ట్రంలో మాత్రం జగన్ పుణ్యమా అని... ఉద్యోగాలు, ఉపాధి, పరిశ్రమలు లేక యువత నిస్తేజంలో వెళ్లిపోయారని అన్నారు. యువత పరిస్థితి రాష్ట్రంలో దయనీయంగా తయారైందని... ఒకప్పుడు స్వామి వివేకానంద ఉక్కు కండరా లాంటి వంద మంది యువకులు నాకు ఇవ్వండి... ఈ దేశ స్థితిగతుల్ని మార్చుతానని, ప్రపంచం మొత్తం ఈ దేశం వైపు చూసేలా చేస్తానని చెప్పన ఆయన చెప్పిన మాటలను గుర్తు చేసుకుంటూ ఇతర రాష్ట్రాల్లోని యువతకు ఆయా ప్రభుత్వాలు భవిష్యత్తు కల్పిస్తుంటే... ఏపీలో మాత్రం డిగ్రీలు, పిజీలు చదువుకున్న యువత మాత్రం చికెన్, మటన్, ఫిష్ షాపుల్లో పనిచేయడం బాధాకరమన్నారు. మద్యం దుకాణాల్లో చదువుకున్న యువతను నియమించి తాము ఏదో ఘనత సాధించినట్లుగా జగన్ రెడ్డి చెప్పుకోవడం దుర్మార్గమన్నారు. ఈ రాష్ట్రంలో యువజన ఉత్సవాలు చేసుకునే పరిస్థితి లేదని, ఏపీ పేరు చెబితే డ్రగ్స్, గంజాయికి మారుపేరుగా మారిందన్నారు. జగన్ రెడ్డి చేతగానితనంతో రాష్ట్రాన్ని మరో 20 ఏళ్లకు వెనక్కి నెట్టారని, ఉపాధి, ఉద్యోగాలు లేక ఈ నాలుగున్నరేళ్లలో దాదాపు 27 వేల మంది యువకులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. రాష్ట్రానికి జగన్ రెడ్డి పెద్ద శనిలా మారాడని, ఆయన దిగిపోతేనే చదువుకున్న యువతకు న్యాయం జరుగుతోందన్నారు. తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు కృష్ణ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఆర్.పి శ్రీనివాసులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పెరుమాళ్ మధుబాబు, తోట వాసులు మాట్లాడుతూ... రాష్ట్రంలో యువత జీవితాలను జగన్మోహన్‌రెడ్డి సర్వనాశనం చేశాడని, ఒక్క ఉపాధ్యాయుని కూడా తయారు చేసే పరిస్థితిలో ఈ ప్రభుత్వంలో లేదన్నారు. ఈ ఐదు సంవత్సరాల ప్రభుత్వంలో ఒక డీఎస్సీ కూడా నిర్వహించలేదని, జాబు ఎప్పుడు ఇస్తావు జగన్ అంటూ యువత రోడ్ల మీద ఆర్తనాదాలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి కళ్ళు తెరవాలని లేని పక్షంలో జగన్మోహన్ రెడ్డికి యువత సత్త ఏమిటో చూపిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# జయహో బీసీ ప్రచార రథలు ప్రారంభించిన పవన్ గౌడ్

**గుంతకల్లు (చైతన్యరథం):** నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ ఆదేశాలు మేరకు ముందుగా కసాపురం గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం జయహో బీసీ ప్రచార రథలకు పూజ చేసి ప్రచార రథాలను రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ కుమార్ గౌడ్ బీసీ సెల్ నాయకులు, టీడీపీ కుటుంబ సభ్యులతో కలిసి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. అనంతరం కసాపురం, దోశలుడికి,గుండాల తాండ,ములకలపెంట గ్రామలలో గత టిడిపి హయాంలో బీసీలకు చేసిన అభివృద్ధి, సంక్షేమం,వైసీపీ బీసీలకు చేసిన అన్యాయం ప్రజలకు వివరించారు. పాత కొత్త చెరువు గ్రామంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించబోయే జయహో బిసి కార్యక్రమానికి అందరు పెద్ద ఎత్తున తరలిరావాలని బీసీ పెద్దలను, టిడిపి జనసేన కుటుంబ సభ్యులను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సెల్ నాయకులు కేశప్ప,పాల మల్లికార్జున, గుమ్మనూరు వెంకటేష్, తలారి మస్తానప్ప, కృష్ణ రెడ్డి, కురుబ శివన్న, హనుమంతు, ముక్కన్న రామాంజినేయులు, నందిశ్వర్, ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్, కురుబ మల్లయ్య, వాల్మీకి రాముడు,అశోక్,మరియు గుంతకల్లు పట్టణం, మండలం బీసీ సెల్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం



- సుజాతమ్మకి ఘన స్వాగతం పలికిన చిప్పగిరి మండలం ప్రజలు

**ఆలూరు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చేపట్టిన జయహో బీసీ అనే కార్యక్రమంలో భాగంగా ఆలూరు తాలూకా స్థాయిలో చిప్పగిరి పట్టణంలో జయహో బీసీ కార్యక్రమం టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో.. పెద్దఎత్తున నిర్వహించటం జరిగింది. చిప్పగిరిలోని ప్రజలు కోట్ల సుజాతమ్మకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజక వర్గ, చిప్పగిరి మండల టీడీపీనాయకులు, కార్యకర్తలు వివిధ హోదాలలో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు, బిసి. కుటుంబ సోదర, సోదరీ మణులు, టీడీపీ యూత్ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తెలుగుయువత, టీడీపీ, టీఎన్ఎస్ఎఫ్, టీఎన్‌టీయూసీ, నారా, నందమూరి, కోట్ల అభి మానులు తెలుగు మహిళా సంఘాల నాయకులు అందరూ భారీఎత్తున పాల్గొనడం జరిగింది.

## పుత్తా ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం



**కమలాపురం (చైతన్యరథం):** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్య క్షులు పుత్తా నరసింహా రెడ్డి ,నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు. భవిష్యత్తు కి గ్యారంటీ కార్యక్రమం వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. 19 వ కమలాపురం లో జరగబోయే రా..కదిలి..రా అంటూ బహిరంగ సభని విజయవంతం చేయాలని కోరారు. డోర్ టూ డోర్.. భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమంలో తిరిగి విజయ వంతం చేసిన ప్రతి కార్యకర్తలకు నాయకులకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహా రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు..

## రాక్షస సంహారం జరగాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి : భూపేష్



**జమ్మలమడుగు (చైతన్యరథం):** రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని రాక్షస సంహారం జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు. కొండాపురం మండల కేంద్రంలో వడ్డెర యువజన సంఘం నాయకులు భారీ సంఖ్యలో సుమారు 60 కుటుంబాలను జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అదే ప్రాంతంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన భూపేష్ రెడ్డికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి పార్టీ కార్యాలయం నుంచి బాణాసందా పేల్చుతూ డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపు చేస్తూ కొండాపురం టౌన్ చెందిన వడ్డెర యువజన సోదరులు ఘనస్వాగతం పలికారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో లోని వివరాలతో కూడిన కరపత్రాలను పంచి రాక్షసుల నుంచి రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని రాక్షస సంహారం జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని దానికి ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని కోరారు. అదేవిధంగా జమ్మలమడుగు నుంచి కొత్తగా బాధ్యతలు స్వీకరించి ప్రజల మధ్యకు వస్తున్నానని ఒక అవకాశం ఇస్తే పాలకునిగా కాకుండా సేవకునిగా పనిచేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో శివ నాథ్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి,తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలోకి చేరికలు

- 60 కుటుంబాలను పార్టీ కండువాతో ఆహ్వానం



మైదకూరు (చైతన్యరథం): ఖాజీ పేట మండలం బి. కొత్తపల్లే గ్రామానికి చెందిన సుమారు 60 కుటుంబాల వారు వైకాపా నుండి తెదేపా లో మైదుకూరు టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. మాపై నమ్మకం తో స్వచ్ఛందంగా ఏమి ఆశించకుండా పార్టీ లో చేరిన వారికి అన్నివిధాల ఆదుకొని, పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఇస్తానని అందరూ కలసి పనిచేసి వచ్చే ఎన్నికల్లో కష్టపడి నా గెలుపుకు కృషిచేయాలని ఈ సందర్భంగా కోరడమైనది. మా ప్రభుత్వం అధికారంలో వస్తే రాజోలిపై ఆనకట్టకు కృషి చేసి, కేసీ కెనాల్ నీటి సమస్య లేకుండా చేస్తానని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి జనసేన ఇన్ ఛార్జ్ పందిటి మల్హోత్ర,ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి,అన్నవరం సుధాకర్ రెడ్డి,పుట్టా ప్రభాకర్,సర్పంచ్ వెంకట సుబ్బయ్య, కటారి కృష్ణ, తదితర నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# అహంకారి పాలన పారద్రోలి, ఆత్మగౌరవ పాలన అందించాలనే...

- "రా..కదలిరా.." చంద్రబాబు కార్యక్రమం విజయవంతం కోసం టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం
- టీడీపీ జాతీయనేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

పీలేరు (చైతన్యరథం): అహంకారి, అవినీతి పాలనను పారద్రోలి, ఆత్మగౌరవ పాలన అందించడం కోసమే తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు "రా..కదలిరా.."కార్యక్రమాన్ని చేపట్టారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గబాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన పీలేరు నియోజకవర్గం కెవి పల్లి,కలికిరి మండలాల్లో సుడిగాలి పర్యటనలు చేసి టీడీపీ శ్రేణులతో సమావేశం అయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఈనెల 24న పీలేరులో జరగనున్న "రా.. కదలిరా.."చంద్రబాబు భారీ బహిరంగ సభకు,టీడీపీ శ్రేణులు, అనుబంధ సంఘాలు, మహిళా సంఘాలు, నల్లారి అభిమానులు లక్షలాదిగా తరలిరావాలని దిశానిర్దేశం చేశారు. పీలేరులో జరిగే చంద్రబాబు బహిరంగ సభచూసి తాడేపల్లి ప్యాలెస్ ఉన్న జగన్మోహన్ రెడ్డి వెన్నులో వణుకు మొదలవ్వాలని అన్నారు. భారీ జనవాహిని నడుమ జరగబోయే చంద్రబాబు బహిరంగ సభతో తెలుగుదేశంపార్టీ



విజయానికి తొలి మెట్టు కావాలన్నారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలో జరిగే భారీ బహిరంగ సభ కిషోర్ కుమార్ రెడ్డిపై భరోసా,బాధ్యత, నమ్మకంతో పీలేరులో జరపనున్నట్లు చంద్రబాబు అన్నారని వారు తెలియజేశారు. గతం లో మదనపల్లి ప్రాంతంలో మినీ మహానాడు, కలికిరి పట్టణం లోమూడు రోజులపాటు రాజంపేట పార్లమెంట్ పరిధిలో 7అసెంబ్లీ నియోజక వర్గాల సమీక్షా సమావేశాలు,లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర విజయ వంతం కావడంతో, మరో బలమైన బాధ్యత మనపై ఉంచారని కిషోర్ కుమార్ రెడ్డి టీడీపీ శ్రేణులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

# గురజాల టౌన్‌లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

- 16,15వ వార్డులలో మహాశక్తి పథకాలను వివరించిన యరపతినేని

గురజాల (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా గురజాల నియోజకవర్గం, గురజాల టౌన్, 16,15వ వార్డుల్లో గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మహిళ, రైతు, యువత, వెనుకబడిన తరగతుల సాధికారత, బలోపేతంతోపాటు ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దడానికి తెలుగుదేశం పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రకటించిన తొలి ఏజెండా "భవిష్యత్తు గ్యారెంటీ" మ్యానిఫెస్టో గురించి ప్రజలకు తెలియపరచడానికి, ప్రజలను చైతన్యవంతం చేసి, 2024లో టిడిపి అధికారంలోకి వచ్చాక "భవిష్యత్తుకు గ్యారెంటీ" లోని వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుండా, నిబంధనలు విధించకుండా అమలు చేయడంతో పాటు మన రాష్ట్ర అభివృద్ధికి పాటుపడడానికి చంద్రబాబు నాయుడు కృషి చేస్తారని, ప్రతి ఒక్కరూ "భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలంటే నమోదు చేయించుకోవాలని, గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు , గురజాల టౌన్, 16,15వ వార్డుల్లోని ఇంటింటికి తిరిగి "భవిష్యత్తు గ్యారెంటీ" మ్యానిఫెస్టో ప్రతి ఒక్కరికి వివరించి, 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, నారా చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమంత్రిగా చెయ్యాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రజలను కోరుతూ, రానున్న 5 సంవత్సరాలలో టిడిపి ప్రకటించిన "భవిష్యత్తుకు గ్యారెంటీ" లోని సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి ఎంత ఆదాయం అందబోతుందో ప్రతి ఒక్కరికి వివరించి, "భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ" కార్యక్రమంలో నమోదు చేయించి, గ్యారెంటీ



కార్డును ఆయా కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

భవిష్యత్తు గ్యారెంటీ మ్యానిఫెస్టో :

మహాశక్తి పథకం :

18 ఏళ్ళు నిండిన స్త్రీకి ఆడబిడ్డ కింద నెలకు రూ.1500 లు.

"తల్లికి వందనం" పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15,000 లు

"దీపం" పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం.

"ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా మహిళలందరికీ టికెట్లు లేని ప్రయాణం. ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు 20 లక్షలు ఉద్యోగాలు. ప్రతి నిరుద్యోగికి "యువగళం నిధి" కింద నెలకు రూ. 3,000 లు. "అన్నదాత పథకం" కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000 ల ఆర్థిక సహాయం. బీసీలకు రక్షణ చట్టం తెచ్చి... వారికి అన్ని విధాల అండగా నిలుస్తాము. ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు. పేదలను సంపన్నులను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 16,15వ వార్డులకు చెందిన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు మరియు గురజాల టౌన్, మరియు గురజాల మండలంలోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల/టౌన్, గ్రామ/వార్డు స్థాయిల్లో వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, యువకులు పాల్గొనడం జరిగింది.

# అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడం దుర్మార్గం



- భీమిలిలో అంగన్వాడీలకు నియోజకవర్గ టీడీపీ నేత కోరాడ రాజాబాబు సంఘీభావం

భీమిలి (చైతన్యరథం): ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్ర ప్రజల్ని నిలువునా మోసం చేయడమే కాకుండా తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరిన అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం దారుణమని భీమిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోరాడ రాజాబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం కంటే మిన్నగానే అంగన్వాడీలకు జీతాలు పెంచుతామని హామీ ఇచ్చిన జగన్... అధికారంలోకి వచ్చాక అంగన్వాడీలను గాలికొదిలేశారని అన్నారు. శుక్రవారం అంగన్వాడీ కార్యకర్తలు చేప ట్టిన దీక్షకు ఆయన తన సంఘీభావాన్ని తెలియజేశారు.

అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి దీక్షలో కూర్చున్న ఆయన... అంగన్వాడీ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశా రు. దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు ప్రజలకు చరమగీతం పాడేరోజు దగ్గరలోనే ఉందన్నారు. ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరువ్యాపారులకు అండగా తోపుడు బండ్ల పంపిణీ

- టీడీపీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షుడు కడియాల వెంకటేశ్వరరావు, యువనాయకులు లలిత్

నరసరావుపేట (చైతన్యరథం): టీడీపీ పార్లమెంటు కార్యాలయ ఆవరణలో కడియాల హాస్పిటల్స్ ప్రాంగణంలో నేషనల్ యూత్ డే, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా టీడీపీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షుడు కడియాల వెంకటేశ్వరరావు, టీడీపీ యువనేత కడియాల లలిత్ చిరు వ్యాపారులకు అండగా ఉండాలని సంకల్పంతో ఎనిమిది మందికి తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం **టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..** నరసరావుపేట నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరిలో పేదల కోసం చేస్తున్న కార్యక్రమాలను చూసి వారి స్ఫూర్తితో మేము చిరు వ్యాపారులకు అండగా నిలుస్తామన్నారు. రాబోయే రోజుల్లో నరసరావుపేటలో ఉన్న పేద ప్రజల బాగు కోసం మా సేవా కార్యక్రమాలను మరింతగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన అన్నారు.

**అనంతరం టీడీపీ యువ నాయకులు కడియాల లలిత్ మాట్లాడుతూ..**

టీడీపీ ప్రభుత్వ హయాంలో పేదల బ్రతుకు బాగుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలు మరింత పేదరికంతో అల్లాడి పోతున్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి నేరుగా పేదల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం అని చెబుతున్నారు.... కానీ పేదల బ్రతుకుల్లో ఏమాత్రం అభివృద్ధి అనేది కనపడటం లేదు. వైసీపీ ప్రభుత్వం ఎప్పుడూ పోతుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. రాబోయే ఎన్నికల్లోడ తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. మరోసారి చంద్రబాబుని సీఎంగా చూడాలని రాష్ట్ర ప్రజల ఆకాంక్ష..ఈ కార్యక్రమంలో కోటా కిరణ్, గొట్టిపాటి జనార్ధన్, తాతయ్య, కూరపాటి శ్రీనివాసరావు నాయకులు పాల్గొన్నారు..




# బీసీలకు అండగా నిలిచిన పార్టీ టీడీపీనే..!

- అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి

ఏలూరు (చైతన్యరథం): బీసీలకు మొదటి నుండి అండగా ఉన్న ఏకైక పార్టీ టీడీపీనేనని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరు ఎన్టీఆర్ కాలనీ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన జయహో బీసీ సదస్సులో పాల్గొన్న మాజీ మంత్రి ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ బడేటి చంటి మాట్లాడుతూ బీసీల అండతో గద్దెనెక్కిన సీఎం జగన్మోహన్ రెడ్డి చివరకు వారిపైనే దాడులు, అక్రమ అరెస్టులు చేయడం దారుణమన్నారు. 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటుచేసి, నిధులు కేటాయించకుండా బీసీలను మోసం చేశారని ఆరోపిం చారు. 30 పథకాలను రద్దుచేసి, బీసీల ఆర్థిక స్వావలంబనను నిర్వీర్యం చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తగ్గించి వేలాదిమంది బీసీల కు రాజకీయ అవకాశాలు లేకుండా చేశారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్యే మార్పులో కూడా బీసీలకే తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల సంక్షేమం, రాజ్యాధికారం కల్పించడంలో ఎన్టీ రామారావు, చంద్రబాబులు



అగ్ర తాంబూలం ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు రక్షణ చట్టం అమలుచేసి అన్ని రంగాల్లో వారికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని బడేటి చంటి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస చక్రవర్తి,ఏలూరు బీసీ సెల్ అధ్యక్షులు విరంకి త్రినాద్, మాజీ ఉడచైర్మన్ ఉప్పాల జగదీష్ బాబు,నేరుసు గంగరాజు,19 వ డివిజన్ ఇంచార్జ్ పైడి వెంకట్రావు, వందనాల శ్రీనివాస్, గొంగడి సాంబశివరావు,తెర్లి వెంకన్న, జంప సూర్యనారాయణ,13 వ డివిజన్ ఇంచార్జ్ మెరుగుమాల శ్రీనివాస్,9వ డివిజన్ ఇంచార్జ్ పాలిమేరశెట్టి గోపాలకృష్ణ , బీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభిమానులతో 'గుంటూరు కారం' చూసిన మహేశ్



తివిక్రమ్ దర్శకత్వంలో హీరో మహేశ్ బాబు నటించిన హ్యాట్రిక్ మూవీ 'గుంటూరు కారం' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్లోని సుదర్శన్ థియేటర్లో మహేశ్ దీన్ని చూశారు. తమ హీరోను చూసిన అభిమానులు ఆనందంతో సందడి చేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

'అతడు', 'ఖలేజా' తర్వాత వీళ్లిద్దరి కాంబినేషన్లో వచ్చిన సినిమా ఇది. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా కనిపించగా జగపతి బాబు, రమ్యకృష్ణ కీలక పాత్రలు పోషించారు. రమణ పాత్రలో మహేశ్ మాస్ లుక్‌లో ఆకట్టుకుంటున్నారు.



# మే 9న ప్రభాస్ 'కల్కి'

సంక్రాంతి పండగను పురస్కరించుకుని ప్రభాస్ అభిమానులకు వైజయంతి మూవీస్ గుడ్ న్యూస్ చెప్పింది. 'కల్కి 2998 ఏడి' రిలీజ్ డేట్ ప్రకటించింది. వేసవి కానుకగా మే 9న' ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలిపింది. "6000 సంవత్సరాల క్రితం ముగిసిన కథ.. 2024 మే 9 నుంచి ప్రారంభం కానుంది" అని ట్వీట్ చేసింది. ప్రభాస్ కొత్త పోస్టర్ షేర్ చేసింది. దీనిపై అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలోనే 'కల్కా 2998 ఏడీ' రూపుదిద్దుకుంటోంది. నాగ్ అశ్విన్ దర్శకుడు. దీపికా పడుకొని కథానాయిక. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశాపటానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సినిమా సెట్స్తో పాటు ఆయుధాలు, ఇతర వస్తువులు సరికొత్తగా ఉండేలా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటివరకూ భారతీయ సినిమా పరిశ్రమ చూడని సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించబోతున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.



# కమల్ చిత్రంలో ఆ ముగ్గురు

కమల్‌హాసన్ కథానాయకుడిగా మణిరత్నం రూపొందిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'థగ్ లైఫ్'. రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిలింస్, మద్రాస్ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. త్రిష కథానాయిక. దుల్కర్ సల్మాన్, జయం రవి కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ సినిమా కోసం మరో ముగ్గురు స్టార్లను రంగంలోకి దించింది చిత్ర బృందం. మలయాళ నటుడు జోజు జార్జ్ పాటు యువ హీరో గౌతమ్ కార్తీక్, కథానాయిక ఐశ్వర్య లక్ష్మీ ఇందులో కీలక పాత్రలు పోషించనున్నారు. ఈ విషయాన్ని చిత్ర వర్గాలు వెల్లడించాయి. 37ఏళ్ల విరామం తర్వాత కమల్ మణిరత్నం కలయిక నుంచి వస్తున్న చిత్రమిది.



# సినీ, టీవీ నటుడు వీరభద్రయ్యకు కాదంబరి కిరణ్ సాయం

సినీ నటుడు, 'మనం సైతం' ఫౌండేషన్ నిర్వాహకులు కాదంబరి కిరణ్ మరోసారి దాతృత్వం చాటుకున్నారు. ప్రమాదానికి గురై ఆందోళనకరమైన పరిస్థితుల్లో హాస్పిటల్‌లో చేరిన సినీ, టీవీ నటుడు డీ వీరభద్రయ్యకు రూ. 25,000 ఆర్థిక సాయం అందించారు. వీరభద్రయ్యకు మెరుగైన వైద్యం, కనీస అవసరాలను తీర్చేలా ఈ సాయం చేశారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరభద్రయ్య కుటుంబానికి అండగా ఉంటానంటూ వారిలో ధైర్యం నింపారు.

'మనం సైతం' అనే ఫౌండేషన్ స్థాపించి.. ఎన్నో సంవత్సరాలుగా కాదంబరి కిరణ్ సినీ పరిశ్రమలోని పేద కార్మికులకు, అవసరాల్లో ఉన్న పేదలకు సహాయం చేస్తున్న విషయం తెలిసిందే. ఆయన ఈ 'మనం సైతం' ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. పలువురు ప్రముఖులు కాదంబరి 'మనం సైతం' ఫౌండేషన్ గురించి తెలుసుకుని విరాళాలు అందిస్తున్నారు. పలువురు సినీ స్టార్స్, రాజకీయ నాయకులు, పారిశ్రామిక వేత్తలు మనం సైతంకు అండగా నిలబడుతున్నారు.

# మ్యాచ్ ఆడేందుకు హెలికాప్టర్‌లో నేరుగా స్టేడియంలో దిగిన వార్నర్



- నేడు బిగ్ బాష్ లీగ్‌లో సిడ్నీ సిక్సర్
- సిడ్నీ థండర్ జట్ల మ్యాచ్
- సోదరుడి పెళ్లి కోసం హంటర్ వ్యాలీ వెళ్లిన వార్నర్
- మ్యాచ్ అందుకునేందుకు హెలికాప్టర్‌లో వచ్చిన వైనం

ఆస్ట్రేలియా విధ్వంసక ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఇటీవలే టెస్టులు, వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం వార్నర్ అంతర్జాతీయ టీ20లు, టీ20 లీగ్ లు మాత్రమే ఆడుతున్నాడు. ఆస్ట్రేలియాలో బిగ్ బాష్ టీ20 లీగ్ జరుగుతుండగా... వార్నర్ ఓ మ్యాచ్ కోసం హెలికాప్టర్‌లో నేరుగా స్టేడియంలో దిగడం విశేషం.

అసలేం జరిగిందంటే... వార్నర్ బిగ్ బాష్ లీగ్ లో సిడ్నీ థండర్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఇవాళ సిడ్నీ థండర్ జట్టు-సిడ్నీ సిక్సర్స్ మ్యాచ్ ఉంది. అయితే, వార్నర్ తన సోదరుడి పెళ్లి కోసం ఉదయాన్నే హంటర్ వ్యాలీకి వెళ్లాడు. అక్కడ వివాహ వేడుకలో పాల్గొన్న వార్నర్... అక్కడ్నుంచి హెలికాప్టర్ లో సిడ్నీ బయల్దేరాడు.

ఆ హెలికాప్టర్ నేరుగా సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ (ఎస్సీజీ)లో దిగడంతో అందరూ ఆశ్చర్యపోయారు. హెలికాప్టర్ నుంచి దిగిన వార్నర్ వెంటనే నెట్ ప్రాక్టీసుకు వెళ్లిపోయాడు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

పాపం... వార్నర్ ఈ మ్యాచ్‌ను అందుకోవడానికి హెలికాప్టర్‌లో వచ్చినా ప్రయోజనం లేకపోయింది. సిడ్నీ సిక్సర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో సిడ్నీ థండర్ జట్టు ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన సిడ్నీ సిక్సర్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 151 పరుగులు చేసింది. ఆ తర్వాత లక్ష్య ఛేదనలో వార్నర్ ప్రాతినిధ్యం వహిస్తున్న థండర్ జట్టు 19.5 ఓవర్లలో 132 పరుగులకే ఆలౌట్ అయింది. ఓపెనర్ గా దిగిన వార్నర్ 39 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సులతో 37 పరుగులు చేసి అవుటయ్యాడు.

# టీ 20 వరల్డ్ కప్ ఎంపికకు ఐపీఎల్ ప్రదర్శన లెక్కలోకి తీసుకోరేమో

**- మాజీ సెలక్టర్ దీప్ దాస్‌గుప్తా**



ఈ ఏడాది జూన్‌లో జరిగే టీ 20 వరల్డ్ కప్ కోసం భారత జట్టు ఎంపికలో ఐపీఎల్ లో ఆటగాళ్ల ప్రదర్శనకు సెలెక్టర్లు పెద్దగా పరగణలోకి తీసుకునే అవకాశం ఉండకపోవచ్చని భారత మాజీ ఆటగాడు, మాజీ సెలక్టర్ దీప్ దాస్‌గుప్తా అభిప్రాయపడ్డారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ని వచ్చే టీ20 ప్రపంచ కప్‌లో ఆడిరచాలనేది అభిమానులు డిమాండ్. బీసీసీఐ కూడా అందుకు తగ్గట్టుగానే అఫ్గాన్‌తో టీ20 సిరీసుకు వారిని ఎంపిక చేసింది. తొలి మ్యాచ్‌లో రోహిత్‌కు పెద్దగా బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. విరాట్ ఈ మ్యాచ్‌కు దూరమైన సంగతి తెలిసిందే. ఈ సిరీస్ తర్వాత ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్, ఐపీఎల్ లో భారత ఆటగాళ్లు ఆడతారు. ఐపీఎల్ టోర్నీలో పెద్దగా రాణించకపోయినా సీనియర్లను పక్కన పెట్టాల్సిన అవసరం లేదని భారత మాజీ ఆటగాడు, మాజీ సెలక్టర్ దీప్ దాస్‌గుప్తా వ్యాఖ్యానించాడు.

విరాట్, రోహిత్ భవిష్యత్తుకు ఐపీఎల్ ప్రదర్శనను పరిగణనలోకి తీసుకోనక్కర్లేదు. పొట్టి కప్ ముందు ఇదే చివరి భారీ లీగ్. ఇప్పటికే ప్రపంచకప్ జట్టు ఎంపిక ప్రక్రియ 95 శాతం తుది దశకు వచ్చి ఉంటుందని భావిస్తున్నా కెప్టెన్సీలోనూ రోహిత్‌ను కాదని మరొకరి వైపు చూసే అవకాశాలు తక్కువే. అతడే జట్టును నడిపిస్తాడు. వెస్టిండీస్, అమెరికా పిచ్‌లు బ్యాటింగుకు ఎక్కువగా సహకరించవు. ఒక్కోసారి 160-170 పరుగులు చేయడమే కష్టమవుతుంది. అందుకే, జట్టులో యువకులతోపాటు అనుభవజ్ఞులు అవసరం. గత వన్డే ప్రపంచ కప్ తర్వాత టీమ్ ఇండియా తన పంథాను మార్చుకుంది. ఓ వైపు యశస్వి, రింకు సింగ్, తిలక్ వర్మ వంటి కుర్రాళ్లకు ఎక్కువగా అవకాశాలు కల్పించింది.



# రంజీలకూ అందుబాటులో లేని ఇషాన్!

దక్షిణాఫ్రికా పర్యటనకు దూరంగా ఉన్న భారత యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ అఫ్గాన్ తో జరగనున్న టీ 20 సిరీస్‌కూ ఎంపిక కాలేదు. టీ20 సిరీస్ ఆడాలని భావించినా.. సెలక్టర్లు మాత్రం అతడిని పక్కన పెట్టారనే వార్తలు వచ్చాయి. క్రమశిక్షణ ఉల్లంఘించి నందుకే ఇషాన్‌పై చర్యలు తీసుకున్నా రన్న కథనాలను భారత ప్రధాన కోచ్ రాహుల్ ద్రావిడ్ కొట్టిపడేశాడు. దేశవాళీ క్రికెట్ ఆడి రావాలని అతడికి సూచించాడు. ఇంగ్లాండ్ టెస్టు సిరీసుకు వికెట్ కీపర్‌గా కేఎస్ భరత్ కూడా రేసులో ఉన్నాడు. అయితే, రంజీల్లో ఆడేందుకూ ఇషాన్ ఆసక్తిగా లేనట్లు సమాచారం. అతడు రంజీల్లో ఆడే విషయాన్ని ఝార్ఖండ్ క్రికెట్ సంఘం ఇప్పటి వరకూ ధ్రువీకరించలేదు. ఇషాన్ విషయంలో మాకు స్పష్టత లేదు. అతడు రంజీ ట్రోఫీ కోసం అందుబాటులో ఉంటానని చెప్పలేదు. ఎప్పుడు చెప్పినా సరే నేరుగా తుది జట్టులో ఆడిస్తాం అని ఝార్ఖండ్ క్రికెట్ సంఘం కార్యదర్శి దేబశిశ్ చక్రవర్తి పేర్కొన్నారు. మానసిక అలసట కారణంగా క్రికెటుకు దూరంగా ఉన్న ఇషాన్.. దుబాయ్ లో పార్టీలకు వెళ్లడంతోనే బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేసిందనే కథనాలు వెలువడ్డాయి. ఇప్పుడు రంజీల్లో ఆడకపోతే ఇంగ్లాండ్‌తో జరగబోయే టెస్టు సిరీస్‌కూ అతడిని ఎంపిక చేయడం కష్టమేనని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.

**రంజీల్లో శ్రేయస్ అయ్యర్, అజింక్య**

శ్రేయస్ అయ్యర్ విషయంలోనూ క్రమశిక్షణా చర్యలే కారణమంటూ వచ్చిన వార్తలను కూడా ద్రావిడ్ ఖండించాడు. దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌ను కూడా అయ్యర్ ఆడలేదని గుర్తుచేశాడు. ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ నేపథ్యంలో తన ఫాం అందిపుచ్చుకోవడానికి అతడు రంజీ బరిలోకి దిగాడు. ముంబయి తరఫున ఆంధ్రా జట్టుపై ఆడుతున్నాడు. తొలి మ్యాచ్లో ఆడని అంజిక్య రహానె కూడా తన సత్తా చాటేందుకు వచ్చాడు. కెప్టెన్‌గా ముంబయి జట్టును నడిపిస్తున్నాడు.


రాష్ట్ర ప్రగతికై
ఎత్తరా
జెండా
TEAM YELLOW